

## సముద్రంపై ఉక్కు కోట..

విశాఖ తీరంలో జరిగిన అంతర్జాతీయ యుద్ధ నౌకల సమీక్షలో ఐఎన్ఎస్ విక్రాంత్ మెరిసింది. 262.5 మీటర్ల పొడవు, 59ఎం. ఎత్తుతో 2,278 కంపార్టుమెంట్లున్న ఈ భారీ నౌకను రూ.23వేల కోట్లతో తయారుచేశారు. ఒక్కసారి ఫుల్ ట్యాంక్ చేస్తే ఇది 7,500 నాటికల్ మైళ్లు వెళ్తుంది. యుద్ధ విమానాలు టేకాఫ్, ల్యాండ్ అయ్యేందుకు వీలుగా 2 క్రికెట్ స్టేడియాలు కలిపితే ఉండే అంత పొడవైన రన్వే ఏర్పాటు చేశారు. ఇది గంటకు 60కి.మీల దూరం ప్రయాణించగలదు.


# మెట్రో ఈవినింగ్స్

ఎడిటర్ : దేవరకొండ కాళిదాస్

రూ.6/-

Estd : 1998, RNI No.68319/98

గోల్కొండ TV

హైదరాబాద్,ఆదివారం,
ఫిబ్రవరి 22, 2026
పేజీలు : 8+4
సంపుటి: 28,సంచిక:225

Published from Hyderabad | http://epaper.metroevenings.com | Metro Evenings Telugu Daily

ఆదివారం, తేది:22-02-2026 శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,పాల్గుణ మాసం,ఉత్తరాయణం-శిశిర రుతువు,శుక్ల పక్షం,పంచమి,అశ్విని,వర్జ్యం,మ.2.07మొ3-38


## మెరిట్ లిస్ట్‌కే ప్రాధాన్యత

# పైరవీలు వీడండి

### కుట్రలన్నింటిని ఎదుర్కొనే ఈ స్థాయికి వచ్చా:రేవంత్
### తెలంగాణ,ఆంధ్ర డీసీసీ అధ్యక్షులకు అనంతగిరిలో శిక్షణ




హైదరాబాద్ (మెట్రో న్యూస్): కాంగ్రెస్‌లో కేవలం మెరిట్ కోటా మాత్రమే ఉంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పనిచేసే వారికి పదవులు లభిస్తాయని తెలిపారు. జిల్లాకు అధిపతులమని డీసీసీ అధ్యక్షులు భావించవద్దు.. అధ్యక్ష పదవిని దుర్వినియోగం చేసుకోవద్దు... పార్టీ విశ్వాసాన్ని దెబ్బ తియ్యవద్దు... అలాగే వ్యతిరేకించిన వాళ్ళను అణిచి వేసే ప్రయత్నం చేయొద్దని హితవు పలికారు. డీసీసీ అధ్యక్షుల ప్రతి చర్యను గమనిస్తూనే ఉంటాం అన్నారు.

వికారాబాద్ జిల్లా అనంతగిరి హరితా రిసార్ట్‌లో శనివారం ప్రారంభమైన తెలంగాణ, ఏపీ రాష్ట్రాల డీసీసీ నిఅధ్యక్షుల శిక్షణా తరగతుల కార్యక్రమంలో సీఎం ప్రసంగించారు. ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిలా రెడ్డి కూడా హాజరయ్యారు. శిక్షణా తరగతుల ప్రారంభ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తాను పీసీసీ అధ్యక్షుడు అయ్యాక ప్రతి నాయకుడి ఇంటికి వెళ్లి కలిసి మద్దతు అడిగాను.. వ్యతిరేకత కూడా ఎదుర్కొన్నాను... కానీ కలిసికట్టుగా పనిచేయడం వల్లనే రెండున్నర శాతం ఉన్న కాంగ్రెస్ 40 శాతం ఓట్లు తెచ్చుకొని అధికారంలోకి వచ్చింది. పార్టీ కార్యకర్తలు, ప్రజల్లో ఉన్న నమ్మక వల్లనే ఇది జరిగింది. దేశాన్ని, కాంగ్రెస్‌ను విడదీయలేరు.. దేశం ఆత్మనే కాంగ్రెస్. కాంగ్రెస్ పైన బీజేపీ కుట్ర చేస్తోంది..పార్లమెంట్లో రాహుల్ గాంధీని మాట్లాడనివ్వ కుండా బీజేపీ కుట్ర చేస్తోంది.. సోనియా, రాహుల్ పైన కేసులు పెట్టి అవమానిస్తోంది. మూడు తారలు ప్రాణ త్యాగం చేసిన గాంధీ కుటుంబానికి డబ్బులు అవసరమా? రాజకీయంగా గాంధీ కుటుంబాన్ని అడ్డు తొలగించుకోవడం కోసం బీజేపీ కుట్ర చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. నినికాంగ్రెస్ తెచ్చిన స్వాతంత్ర్యం... ఇచ్చిన రాజ్యాంగంను ఉపయోగించుకొని పుట్టిన పార్టీలు ఇప్పుడు కాంగ్రెస్ ముక్త భారత్ అంటున్నాయి.. భారత దేశ ఆత్మ గౌరవం గ్రామాల్లో ఉందని నమ్మే పార్టీ కాంగ్రెస్ అని పేర్కొన్నారు.

## చొరబాటుదారులను

# ఏరివేస్తాం



ఇంటర్నెట్ డెస్క్: నక్సలిజం నుంచి దేశం విముక్తి పొందు తున్నట్లే... చొరబాటు దారులను ఏరివేయడం కూడా సాధ్యమేనని కేంద్ర మంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. అక్రమ వలస దారులను కేవలం ఓటర్ల జాబితా నుంచే కాకుండా.. దేశం నుంచే తొలగిస్తామన్నారు. రాబోయే ఐదేళ్లలో ఈ పనిని పూర్తి చేస్తామని చెప్పారు. అస్సాంలోని కామ్రూపో పోలీస్ 10వ బెటాలి యన్ కొత్త క్యాంపస్కు శంకు స్థాపన చేసిన అనంతరం ఓ సభలో ఆయన ఈమేరకు ప్రసం గించారు. చొరబాటు దారుల ఆక్రమణల నుంచి విడిపించిన స్థలంలోనే ఈ కొత్త క్యాంపస్ ను నిర్మిస్తు న్నట్లు తెలిపారు. చొరబాటు దారులను వారు ఆక్రమించిన స్థలాల నుంచి తరిమికొట్టినంత మాత్రాన సమస్య తీరిపోదు. వారు మరోచోట స్థిరపడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో వారిని మొత్తంగా దేశం నుంచే బయటకు పంపించాలి. అక్రమ వలసదారులను బహిష్కరిస్తామని గతంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చెప్పారు. కానీ.. కాంగ్రెస్ ఆ పని చేయబోదు. ఎందుకంటే వారే ఆ పార్టీకి ఓటు బ్యాంకు అని అమిత్ షా ఆరోపించారు. చొరబాటు దారులను రక్షించాలనే హస్తం పార్టీ విధానాలు.. అస్సాంకు ముప్పుగా మారాయని విమర్శించారు.



## లొంగు 'బాట'లో దేవ్‌జీ?

ఇంటర్నెట్ డెస్క్: మావోయిస్టు పార్టీ సుప్రీం కమాండర్ దేవ్‌జీ లొంగుబాటుకు ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆయన టార్గెట్‌గా కేంద్ర బలగాలు కర్రెగుట్టల్లో భారీ కూంబింగ్ చేపట్టిన విషయం తెలిసిందే. అడవిని జల్లెడ పడుతూ ముందుకు సాగుతున్నాయి. దీంతో సురక్షిత లొంగుబాటు కోసం ఆయన తెలంగాణను ఎంచుకున్నట్లు తెలుస్తోంది. కేంద్ర కమిటీ సభ్యుడు మల్లా రాజిరెడ్డి కూడా దేవీ బాటలోనే సరెండర్ కావాలని చూస్తున్నట్లు సమాచారం.

### కొండాపూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్

## 1,400 కోట్ల విలువైన భూమికి రక్షణ

హైదరాబాద్ (మెట్రో న్యూస్): హైదరాబాద్ నగర శివారులోని అత్యంత ఖరీదైన ప్రాంతమైన కొండాపూర్‌లో కబ్జాకు గురైన సుమారు 7 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. దీని విలువ బహిరంగ మార్కెట్‌లో దాదాపు రూ.1,400 కోట్లు ఉంటుం దని అంచనా. అధి కారులు ఆక్రమణలను తొలగించి, శనివారం ఆ స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, ప్రభుత్వ బోర్డులను సైతం ఏర్పాటు చేశారు.

## మా అబ్బాయి పెళ్లికి రండి..



ఢిల్లీలో శనివారం నాడు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, ఎంపీ ప్రియాంక గాంధీని కుటుంబ సభ్యులతో కలిసి తన కుమారుడు సూర్య విక్రమాదిత్య వివాహ పత్రికను అందజేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



## దిల్‌సుఖ్‌నగర్ జంట బాంబు పేలుళ్లకు 13 ఏళ్లు..

### 18 మంది మృతి, 130 మందికి గాయాలు

హైదరాబాద్ (మెట్రోన్యూస్): దిల్‌సుఖ్‌నగర్ జంట బాంబు పేలుళ్లకు నేటికి 13 ఏళ్లు పూర్తి అయింది. ఆ రోజు జరిగిన ఉగ్రదాడిలో 18 మంది దుర్మరణం చెందగా.. 130 మంది తీవ్ర గాయాల పాలయ్యారు. ఈ కేసులో మొత్తం ఆరుగురు ఉగ్రవాదులను అరెస్ట్ చేసిన పోలీసులు.. ఎన్ఐఏ కోర్టులో హాజరు పరచగా ఉరిశిక్ష విధించింది. అయితే ఈ ఘటన జరిగి 13 ఏళ్లు గడిచినప్పటికీ.. అప్పటి గాయాలు మాత్రం ఇంకా హైదరాబాద్ నగర వాసులను వెంటాడుతున్నాయి.

## ఈటల హౌస్ అరెస్టు

మేడ్చల్ (మెట్రో న్యూస్): మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు.మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డితోపాటు పెద్ద ఎత్తున ఈటల నివాసానికి చేరుకున్న పోలీసులు ఆయన్ను ఇంట్లోనే నిర్బంధించారు. కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ఇంటిమీద దాడి నేపథ్యంలో ఆయన్ని పరామర్శించేందుకు ఈటల రాజేందర్ కామారెడ్డి బయల్దేరారు. ఈ క్రమంలో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈటలను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ప్రభుత్వ వైఖరిని, పోలీసుల తీరును ఈటల తీవ్రంగా ఖండించారు.





## పరువు నష్టం కేసులో రాహుల్‌గాంధీకి ఊరట

ఢిల్లీ (మెట్రోన్యూస్): పరువునష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కి ఊరట లభించింది. మహారాష్ట్ర లోని భివాండీ కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. మహాత్మాగాంధీ హత్య వెనుక ఆరెస్సెస్ హస్తం ఉందని 2014లో రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తంచేస్తూ ఆరెస్సెస్ కేసు వేసింది. మహారాష్ట్రలోని భివాండీ కోర్టులో ఈ కేసు విచారణ జరిగింది.

## దేశంలో 32 ఫేక్ యూనివర్సిటీలు..

ఢిల్లీ (మెట్రోన్యూస్): దేశంలో అర్హత లేని ఫేక్ యూనివర్సిటీలు 32 ఉన్నట్లు యూజీసీ (యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్) గుర్తించింది. ఫేక్ యూనివర్సిటీల జాబితాను తాజాగా విడుదల చేసింది. వీటిలో చదివే, చదవాలనుకునే విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని యూజీసీ హెచ్చరించింది. కేంద్ర విద్యాశాఖ ఆధ్వర్యంలోని, ఉన్నత విద్యా విభాగం ఆధ్వర్యంలో పని చేసే యూజీసీ.. దేశంలో కొనసాగుతున్న యూనివర్సిటీల అర్హతలపై సమీక్ష చేస్తుంది.తనిఖీలు నిర్వహించి.. తగిన అర్హతలుంటే అనుమతులివ్వడం లేదంటే నిరాకరించడం, బ్లాక్ లిస్టులో పెట్టడం వంటివి చేస్తుంది. ప్రతి ఏటా అలా అర్హత లేని యూనివర్సిటీలను గుర్తించి, నోటీసులు జారీ చేస్తుంటుంది. విద్యార్థులకు అవగాహన కల్పిస్తుంది. దీనిలో భాగంగా తాజాగా దేశంలో 32 యూనివర్సిటీలు ఫేక్ అని వెల్లడించింది.




## 3 లక్షల ఇండ్లు మంజూరు చేయండి

### కేంద్ర మంత్రి చౌహాన్‌కు పొంగులేటి విజ్ఞప్తి

హైదరాబాద్ (మెట్రో న్యూస్): ఈ ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ గ్రామీణ ప్రాంతాలకు 3 లక్షల ఇండ్లు మంజురు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కేంద్రాన్ని కోరారు. కేంద్ర వ్యవసాయ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రాష్ట్ర పర్యటనకు వచ్చిన సందర్భంగా శనివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆయనతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో గృహ నిర్మాణానికి సంబంధించి పలు అంశాలను ప్రస్తావించారు. ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు.

## వేడెక్కిన కశ్మీర్..



ఇంటర్నెట్ డెస్క్: ఎప్పుడూ చల్లగా ఉండే కశ్మీర్ ఇవాళ వేడెక్కింది. ఏకంగా 21 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఆ ప్రాంతంలో ఫిబ్రవరిలో ఇప్పటి వరకు ఇదే అత్యధికం. సాధారణం కంటే 11 డిగ్రీలు అధికంగా రికార్డయింది. అక్కడ 1940, 2016లో ఉష్ణోగ్రత 20 డిగ్రీలను తాకింది. అలాగే ఈ నెలలో మంచుతో కప్పబడే గుల్మార్గ్ గరిష్ఠ ఉష్ణోగ్రత 2 డిగ్రీలు కాగా ఇవాళ 11.5 డిగ్రీలకు చేరింది. రాబోయే రోజుల్లో వేడి మరింత పెరగొచ్చని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

మెట్రో
2
హైదరాబాద్,
ఆదివారం
ఫిబ్రవరి 22 ,2026

# మహిళల ఆర్థిక సాధికారతే ప్రగతి

## జాతీయ ఆర్థిక సాక్షరత సదస్సులో మంత్రి సీతక్క



**హైదరాబాద్ (మెట్రో న్యూస్):** మహిళల ఆర్థిక సాధికారతే తెలంగాణ ప్రగతికి సూచిక అని మంత్రి సీతక్క అన్నారు. హైదరాబాద్‌లోని హోటల్ కాకతీయలో శనివారం జరిగిన 25వ కేంద్ర స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో మంత్రి సీతక్క పాల్గొని మహిళా సాధికారతలో తెలంగాణ సాధించిన ఆర్థిక ప్రగతిని ఆవిష్కరించారు. మహిళలను ఆర్థికంగా స్థితిమంతులుగా చేయడానికి ఇందిరా మహిళా శక్తి పథకాన్ని విజయవంతంగా అమలుపరుస్తున్నామని తెలిపారు. మహిళలను ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములను చేసేందుకు ఎన్నో రంగాల్లో మహిళలను ప్రోత్సహిస్తున్నాం... 46.68 లక్షల మహిళలు 4.37 లక్షల స్వయం సహాయక గ్రూపుల ద్వారా ఆర్థికంగా ఎదుగుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందని మంత్రి వెల్లడించారు. మహిళల ఆర్థిక ప్రగతి ద్వారానే సమాజం ఆర్థికంగా పురోగమిస్తుంది అన్న రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అనుసరిస్తున్నాం.

ఈ రెండు ఏళ్లలో మహిళా సంఘాలకు రూ. 35,435 కోట్ల బ్యాంకింగ్ రుణాల మంజూరు చేశాము. ఇందిరా మహిళా శక్తితో 2.05 లక్షల సూక్ష్మ వ్యాపారాలను మహిళా సంఘాలు స్థాపించాయి. మహిళా బృందాలకు స్థిరమైన ఆదాయం కల్పించేందుకు ఆర్టీసీ అద్దె బస్సులు, పెట్రోల్ బంకులు సోలార్ ప్లాంట్లు మహిళా సంఘాలచే ఏర్పాటు చేయిస్తున్నాం అన్నారు. మహిళల వృద్ధితోనే దేశ ఆర్థిక వేగం పుంజుకుంటుంది. అందుకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బ్యాంకర్లు కలిసికట్టుగా పనిచేయడం ద్వారా మహిళా సాధికారతను మరింత వేగవంతం చేయవచ్చునని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి: మంత్రి జూపల్లి :అంకిరావుపల్లిలో మంత్రి విస్తృత పర్యటన



**కొల్లాపూర్, (మెట్రో న్యూస్ ) :** గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. శనివారం కొల్లాపూర్ మండలం అంకిరావుపల్లి గ్రామంలో మంత్రి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి గ్రామంలోని పలు వార్డులను పరిశీలించి, స్థానికులతో ముఖాముఖి చర్చించారు.గ్రామస్థాయిలో విద్య, వైద్యం, విద్యుత్ సరఫరా, వ్యవసాయం, ఆర్టీసీ బస్సుల సౌకర్యం వంటి మౌలిక వసతులపై మంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజలకు జవాబుదారీగా ఉంటూ క్షేత్రస్థాయిలో పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు మంత్రి జూపల్లి కృష్ణారావు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నాయకులు, కార్యకర్తలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘుపతిరావు, నాగరాజు, వెంకటస్వామి, రాజశేఖర్ గౌడ్, వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. క్యాంపు కార్యాలయంలో మండలాల వారీగా సమీక్ష నిర్వహించారు.

# రైతులకు భద్రత కావాలి

## - అమెరికాతో ఒప్పందంతో రైతాంగానికి నష్టంమాజీ మంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్ (మెట్రో న్యూస్):** యంత్రాలను ఉపయోగించినప్పుడే వ్యవసాయం లాభదాయకంగా మారుతుందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. రైతులకు పెద్ద ఎత్తున వ్యవసాయ పరికరాలను సబ్సిడీ మీద ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. రెండున్నర ఏండ్లలో అసలు ఎక్కడా కూడా వ్యవసాయ యంత్రాల మీద సబ్సిడీ అనేది లేకుండా పోయింది. రైతులకు ఒక భద్రత కావాలి, ఒక భరోసా కావాలి. ఆ భరోసాను గతంలో కల్పించింది కేసీఆర్. అమెరికాతో భారత ప్రభుత్వ ఒప్పందం వల్ల రైతులకు తీవ్ర నష్ట జరగబోతుందని విమర్శించారు.హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన రైతు బడి అగ్రి షో కార్యక్రమానికి శనివారం ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ, ఆ ఒప్పందంలో సోయా, మక్కలు, పత్తి లాంటివి ఎలాంటి టాక్స్ లేకుండా దిగుమతి కానున్నాయి. ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాదులో ఎక్కువ పండించే సొయా రైతుల పరిస్థితి ఏం కావాలి. ఈసారి మక్కలు ఎక్కువ పండిస్తున్నారు..ఆ రైతుల పరిస్థితి ఏంటి?? మన రైతు పండించిన పంట ఖర్చు కంటే తక్కువకు అమెరికా మనకు దిగుమతి చేస్తే ఇక్కడి రైతు పరిస్థితి ఏంటి?? ఈ టాక్స్ తగ్గించడం వల్ల మనకు ఎం లాభం జరుగుతుందో కేంద్రం సమాధానం చెప్పాలన్నారు.

# సంఘటన సృజన్ చారిత్రాత్మక కార్యక్రమం

## టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్



**వికారాబాద్ (మెట్రో న్యూస్ ):** సంఘటన సృజన్ చారిత్రాత్మకమైన కార్యక్రమమని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. వికారాబాద్‌లోని అనంతగిరిలో కాంగ్రెస్ పార్టీ డీసీసీ లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.క్వాలిటీ లీడర్షిప్ కోసం సంఘటన సృజన్ కార్యక్రమం ఎంతగానో ఉపయోగప డుతుందని తెలిపారు కాంగ్రెస్ ఐడియాలజిని నర నరాన ఎక్కించుకోండని యావత్ దేశంలో మార్పుకు సంఘటన్ సృజన్ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు.నూతన జిల్లా అధ్యక్షుల ఎంపిక ప్రక్రియ ఆరంభం మాత్రమే నని తెలిపారు.దేశంలో సంస్థాగత మార్పుకు సంఘటన్ సృజన్ కార్యక్రమం ఉపయోగపడుతుందని చెప్పారు. ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ ఆవశ్యకత ఎంతైనా ఉందని,1970లో బాపట్లలో జరిగిన ట్రైనింగ్ క్యాంప్ ఎంతగానో దోహదపడిందని ఆయన వివరించారు. తనకు తానుగా మేధావి అనుకుంటే పొరపాటని జీవితం అంటేనే నేర్చుకోవడమని తెలిపారు.త్యాగధనులకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీఅని కాంగ్రెస్ పార్టీలో సభ్యత్వం దొరకడం కష్టం అనుకుంటే జిల్లా అధ్యక్షులు కావడం మరింత అదృష్టంగా ఆయన పేర్కొన్నారు. ఏపీ కాంగ్రెస్ చీకట్లో నుంచి వెలుగులోకి రావడానికి సమయం దగ్గర్లో ఉందని సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజల్లో నమ్మకం కలిగించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు తుక్కుగూడ సభ 6 గ్యారంటీలో మెజార్టీ అమలు చేశామని కెసిఆర్ రాష్ట్రాన్ని దివాలా తీస్తే సీఎం రేవంత్,మంత్రుల సహకారంతో రాష్ట్రం అభివృద్ధి వైపు సాగుతోందని తెలిపారు ప్రజల ఆకాంక్ష మేరకు ప్రజా పాలన సాగుతుందని తెలిపారు.కిషన్ రెడ్డి పా ర్లమెంటు స్థానం అయినా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ కి డిపాజిట్ దక్కలేదన్నారు ప్రజల మద్దతుతో మున్సిపల్ ఎన్నికల్లో 90 శాతం మున్సిపాలిటీలను గెలుచుకున్నామని పంచాయితీ ఎన్నికల్లో 75 శాతం పైగా స్థానాలు గెలిచామని మహేష్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుంచి పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని సోషల్ మీడియా ప్రచారం పై దృష్టి సారించి జాగ్రతలు తీసుకోవాలన్నారు సంఘటన్ సృజన్ కార్యక్రమం ఇప్పటికే 14 రాష్ట్రాల్లో విజయవంతంగా జరిగిందని తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మరోసారి అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు.రాహుల్ గాంధీ ప్రధాని అయ్యే అవకాశం దగ్గరలో ఉందని మోడీ ఫాసిస్టు ధోరణితో కులాల మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు దేశం సురక్షితంగా ఉండాలంటే కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో కావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు ఎన్ ఎస్ యు ఐ నుంచి తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడి కావడం కేవలం కాంగ్రెస్ పార్టీలోని సాధ్యమన్నారు దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి సంక్షేమం అందిస్తున్నామని తెలిపారు

# జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం: మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్ (మెట్రో న్యూస్):** తెలంగాణ మీడియా అకాడమి పాలక మండలి రెండో సమావేశం జరిగింది. సమావేశానికి అధ్యక్షత వహించిన మీడయా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలోని 8 జిల్లాలకు చెందిన జర్నలిస్టులకు శిక్షణా కార్యక్రమాలు, వివిధ అంశాలపై 7 వర్క్ షాప్ లు, 12 మంది సీనియర్ జర్నలిస్టులు చేసిన సేవలను రాబోయే తరాలకు తెలియపర్చాలనే ఉద్దేశ్యంతో వారి జీవితాలపై మోనోగ్రాఫ్స్ (చిరు పుస్తకాలు) ముద్రించినట్లు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమంలో భాగంగా విడతల వారీగా 120 మంది మరణించిన కుటుంబాలకు ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయం, 5 సంవత్సరాల కాల పరిమితితో నెలకు 3 వేల రూపాయల పెన్షన్ సదుపాయం కల్పించినట్లు ఆయన వివరించారు. అదే విధంగా అనారోగ్యం, ప్రమాదాలకు గురైన 19 మంది జర్నలిస్టులకు ఆర్థిక సహాయం చేశామని అకాడమీ చైర్మన్ అన్నారు.

# భక్తుల ఇంటికే భద్రాద్రి సీతారాముల కల్యాణ తలంబ్రాలు

## - పోస్టర్ ఆవిష్కరించిన ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి



**హైదరాబాద్ (మెట్రో న్యూస్):** శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలో జరగబోయే శ్రీ సీతారామచంద్రుల కల్యాణోత్సవ తలంబ్రాలను భక్తులకు అందజేయాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) యాజమాన్యం నిర్ణయించింది. గత ఏడాది మాదిరిగానే ఈ సారి కూడా తెలంగాణ దేవాదాయ శాఖ సహకారంతో రాములవారి కల్యాణ తలంబ్రాలను భక్తుల ఇళ్ల వద్దకు చేరవేసే పవిత్ర కార్యానికి శ్రీకారం చుట్టింది. ఎంతో విశిష్టత కలిగిన ఈ తలంబ్రాల ప్యాకెట్లు పొందాలనుకునే భక్తులు ... వెబ్ సైట్లో లాగిన్ అయి ఆన్లైన్ ద్వారా బుకింగ్ చేసుకోవచ్చు. అలాగే టీజీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ కేంద్రాల్లో రూ.151 చెల్లించి.. వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. శ్రీ సీతారామచంద్రుల కల్యాణోత్సవం అనంతరం ఈ తలంబ్రాలను భక్తులకు టీఎస్ఆర్టీసీ హోం డెలివరీ చేస్తుంది. హైదరాబాద్లోని బస్ భవన్లో శనివారం భద్రాద్రి శ్రీ సీతారాముల కల్యాణ తలంబ్రాల బుకింగ్ పోస్టర్ను టీఎస్ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి ఆవిష్కరించారు.

# యూరియా కోసం రోడ్డెక్కిన రైతన్నలు..



**జమ్మికుంట, ఫిబ్రవరి 22 (నినాదం):** రైతులకు యూరియాను మండలం యూనిట్ కాకుండా రైతు క్లస్టరు లేదా రెవిన్యూ గ్రామాల వారిగా ఆన్ లైన్ చేసుటకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తూవీణవంక మండలంలో చల్లూరు గ్రామంలో యూరియా కోసం రైతులు రోడ్డుపై బైఠాయించి ధర్నా రాస్తారోకో నిర్వహించారు. తమకు యూరియా అందడం లేదని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పలువురు రైతులు మాట్లాడుతూ రైతు యాప్ వల్ల రైతులకుఆన్ లైన్ ఇబ్బందుల వల్ల రైతులకు యూరియా దొరకటం లేదు.ప్రభుత్వం నూతనంగా యూరియా బస్తాల కోసం యాప్ ద్వారా ఆన్ లైన్ చేసుకుంటేనే యూరియా రైతులకు ఇస్తామని మండలం యూనిట్ గా పెట్టటం తొ ఆన్ లైన్ ఇబ్బందులు వల్ల బుకింగ్ కాక రైతులు అవస్థలు పడుతున్నారు.450బస్తాలుఆన్ లైన్ లో పెట్టిన ఒక నిమిషం లోపే యూరియా బుకింగ్ అయ్యి రైతులకు యూరియా దొరకటం లేదు.మండలంలో26గ్రామాల రైతులు ఫోన్లతో ఆన్లైన్ చేయటం వల్ల యూరియా నిల్వ లేనట్లు చూపిస్తుంది.దీనివల్ల యూరియా సమయానికి దొరకక రైతులు రోడ్డు ఎక్కే పరిస్థితి ఎదురైందని .కావున వెంటనే వీణవంక మండలంలో యూరియా ఆన్లైన్ యాప్ ను రైతు క్లస్టర్ వారిగా నమోదు కు అవకాశం కల్పిస్తే3, 4గ్రామాలు కాబట్టి రైతులకు అన్లైన్ బుక్ అయ్యి యూరియాదొరుకుతుంది.రైతుల బాధను అర్థం చేసుకొని జిల్లా కలెక్టర్,అధికార యంత్రాంగం,వ్యవసాయాధికారులు స్పందించి రైతు వేదిక క్లస్టర్ యూనిట్ లేదా రెవెన్యూ గ్రామాల వారిగా ఆన్ లైన్ రైతు యాప్ సవరించింతే యూరియా సులభంగా దొరుకుతుందని వెంటనే యాప్ మార్పిడి చేయాలని కోరారు.

# మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం పరిశీలనలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**అశ్వాపురం, (మెట్రో న్యూస్)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం బీజీ కొత్తూరు గ్రామంలో సీతారామ ప్రాజెక్టు పంప్ హౌస్ సమీపంలో జరుగుతున్న మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పరిశీలించారు.పనుల పురోగతిని సమీక్షించిన ఆయన, ఖరీఫ్ సీజన్‌కు ముందుగానే పనులను పూర్తి చేసి రైతులకు సమయానికి సాగునీరు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు పనుల్లో నాణ్యతతో పాటు వేగం కూడా కీలకమని పేర్కొన్నారు.ఎత్తిపోతల పథకం పూర్తయితే మండలంలోని అనేక ఎకరాలకు నీరు అందుబాటులోకి వచ్చి రైతులకు లాభం చేకూరుతుందని ఎమ్మెల్యే తెలిపారు. వ్యవసాయం ఆధారంగా జీవించే కుటుంబాలకు ఈ ప్రాజెక్టు ఎంతో ఉపయోగకరమని అన్నారు.స్థానిక రైతులు కూడా పనులు త్వరగా పూర్తి కావాలని కోరుతూ, సాగునీరు అందితే పంటలు బాగుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అధికారులు పనుల పురోగతిపై పూర్తి నివేదిక సమర్పించగా, నిర్ణీత గడువులో పనులు పూర్తిచేయాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా గాంధీ భవన్ సీపిఆర్వో కుమార్తె వివాహం



**హైదరాబాద్ (మెట్రో న్యూస్ ):** గాంధీ భవన్ సీపీ ఆర్వో కప్పర హరిప్రసాద్ కుమార్తె డాక్టర్ సాయి తేజస్విని, అఖిల్ మనోజ్ ల వివాహం శనివారం ఘనంగా జరిగింది. మన్నే గూడ లోని బి ఎం ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహ మహోత్సవ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ కి చెందిన మంత్రులు, వివిధ కార్పొరేషన్ ల చైర్మన్ లు వివిధ రంగాల ప్రముఖులు వివిధ పత్రికల జర్నలిస్ట్ లు పాల్గొన్నారు. పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ లు శోభా రాణి లు పాల్గొన్నారు.

# పట్నంలో చైర్మన్ ఎన్నిక ప్రకటించాలి

## ఎన్నికల సంఘానికి బీఆర్ఎస్ విజ్ఞప్తి



**హైదరాబాద్ (మెట్రో న్యూస్):** ఇబ్రహీంపట్నం, క్యాతనపల్లిలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసేలా ఆదేశాలు ఇవ్వాలని బీఆర్ఎస్ నేతలు ఎన్నికల కమీషనర్‌కు విజ్ఞప్తి చేశారు. వెంటనే ఇబ్రహీంపట్నంలో చైర్మన్‌ను ప్రకటించాలి, వైస్ ఛైర్మన్ ఎన్నికను నిర్వహించాలి. క్యాతనపల్లిలో మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నికలను నిర్వహించాలిఅన్నారు.బిఆర్ఎస్ఎమ్మెల్యే కె.పి.వివేకానంద గౌడ్, ఎమ్మెల్సీలు శంభిపూర్ రాజు, దాసోజు శ్రవణ్, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ఇతర నేతలు శనివారం నాడు ఎన్నికల సంఘం కమిషనర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని సమర్పించారు., ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎన్నికలు ఫెయిర్‌గా జరగలేదని... ఎన్నికలు అంటే అధికార పార్టీకి లబ్ధి చేకూర్చే విధంగా అధికార యంత్రాంగం వ్యవహరిస్తోందని అన్నారు. ఇబ్రహీంపట్నంలో అధికారులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేతో కుమ్మక్కు అయ్యారు.. ప్రజల తీర్పును హత్య చేస్తున్నారు. ఇబ్రహీంపట్నంలో బిఆర్ఎస్ పార్టీకి పూర్తి మెజారిటీ ఉంది. యాదగిరి అనే కౌన్సిలర్ బిఆర్ఎస్ బీఫామ్ పై గెలిచారు. అయినా 16 వ తేదీన కౌన్సిల్‌కు హాజరు కాలేదు. బిఆర్ఎస్ కౌన్సిలర్ ఎన్నికకు రాకపోతే కేసు బిఆర్ఎస్ వాళ్ళు పెట్టాలి. కానీ కాంగ్రెస్ వాళ్లు కేసు పెట్టారు. ఎన్నికలు నిర్వహిస్తున్న అధికారులకు మతి లేదా..? 17 వ తేదీన మరోసారి చైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక జరిగింది. కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం జరిగింది. యాదగిరి అనే కౌన్సిలర్ ప్రమాణ స్వీకారం చేశారు. 17 వ తేదీన చైర్మన్ ఎన్నిక పూర్తి అయ్యాక ఎన్నికల ప్రాసెస్ జరగకుండా పోలీసులు అడ్డుకున్నారు. 18 వ తేదీన హైకోర్టు ఆర్డర్ ఇచ్చినా అమలు చేయడం లేదని దాసోజు తెలిపారు. పోలీసులు రేవంత్ రెడ్డికి తొత్తులుగా పని చేస్తున్నారన్నారు.

# 41 మద్యం బాటిళ్ల పట్టి వేత..



**హైదరాబాద్ (మెట్రో న్యూస్ ):** ఢిలీ, గోవా ప్రాంతాల నుంచి ఎన్‌డీపీఎల్ విమానాల్లో తీసుక వస్తున్నారనే సమాచారం మేరకు ఎస్టీఎఫ్ డీ టీమ్ సీఐ నాగరాజు సిబ్బంది కలిసి పహాడ్ షరీఫ్ వద్ద వాహానాల తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో 41 మద్యం బాటిళ్లు ఢిల్లీ, గోవా ప్రాంతాల నుంచి తీసుక వచ్చిన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లను మీర్‌పేట్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించినట్లు సీఐ నాగరాజు తెలిపారు 1.2 కేజీల గంజాయి పట్టివేత.. నాంపల్లిలోని మెదర్ బస్తీ మల్లేపల్లి ప్రాంతంలో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయనే సమాచారం మేరకు ఎస్టీఎఫ్ ఏ టీమ్ లీడర్ అంజిరెడ్డి సిబ్బంది కలిసి నిర్వహించిన దాడుల్లో 1.2 కేజీల గంజాయి పట్టుబడింది.ఈ గంజాయిని గ్యాస్ పాయింట్, పొట్టిశ్రీ రాములు యూనివర్శిటీ సమీపంలో గంజాయి పట్టుకున్నారు. ఈ కేసులో కాంబ్లె శ్యామ్ సుందర్‌ను అరెస్టు చేశారు. మరో వ్యక్తి జాంగీర్‌పై కూడ కేసు నమోదు చేశారు.నిందితుడిని, గంజాయిని నాంపల్లి ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పటించారు. నాటుసారా తయారీ ప్రాంతంలో దాడులు..రంగారెడ్డి ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌లు, సరూర్‌నగర్ డీటీఎఫ్ టీమ్‌లు, అమన్‌గల్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది ఈఎస్ జీవన్ కిరణ్ అధ్వర్యంలో పల్లెచలుక తాండలో దాడలు నిర్వహిం చారు. ఈ దాడుల్లో 8 లీటర్ల నాటు సారాతోపాటు 580 లీటర్ల బెల్లం పానాకాన్ని నేలపాలు చేశారు. నాటు సారా తీయారీ సామాగ్రిని ధ్వంసం చేశారు. నాటు సారా తయారీకి పాల్పడుతున్న తొమ్మిదిపై కేసులు నమోదు చేశారు.ఇస్లావత్ హిరియా, కె. దకియా, జె.బిచా, హునియా, సలావత్ హుంగలను అరెస్టు చేశారు.మిగిలిననలుగురుపరారీలో ఉన్నారు.

మెట్రో
3
హైదరాబాద్,
ఆదివారం,
ఫిబ్రవరి 22, 2026

# ప్రపంచ దేశాలను ఆకర్షించిన రేవంత్

# ఎందుకు మిస్సయ్యింది



## ప్రాంతీయ మీడియాలో అసహనం పెరిగిందా?

ఢిల్లీ (మెట్రోన్యూస్): జాతీయ మీడియాకు ముఖ్యమైనది కాకపోవచ్చు. కానీ.. ప్రాంతీయ మీడియాకు కీలకమైన అంశాల్ని ప్రధాన మీడియా సంస్థలు మిస్ కావటం చూసినప్పుడు.. కొన్ని కీలక అంశాలకు అసలు ప్రాధాన్యం ఇవ్వకపోవటం ఏమిటన్న విస్మయం వ్యక్తమవుతోంది. మీడియా సంస్థల ప్రాధాన్యతలు.. ప్రయార్టీలను చూసుకున్నా.. స్థానిక అంశాలకు పెద్దపీట వేయాలి కదా. తెలుగు రా(ష్ట్రాలకు సంబంధించి మరి ముఖ్యంగా తెలంగాణ రా(ష్ట్రానికి సంబంధించి చూస్తే.. తమ రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన ఒక చారిత్రక స్పీచ్ కు ఒక మోస్తరు ప్రాధాన్యతను ఇవ్వటం మినహా.. దానికి సంబంధించి తర్వాత చోటు చేసుకున్న పరిణామాల్ని కవర్ చేసే విషయంలో ప్రదర్శించిన తీరు చూస్తే మాత్రం ఆశ్చర్యపోవాల్సిందే. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ తిట్టే తిట్లకు ఎంత టోడైనా బెదిరిపోవాల్సిందేనని.. ఆయన నోట్లో నానకుండా ఉండాలన్నట్లుగా కొందరు భావిస్తారు. తమకు తాము రేవంత్ కంటే మెరుగైన నేతలమని భావించే ప్రత్యర్థులకు తప్పు వదిలేలా.. తిట్ల దండకాన్ని అందుకునే తీరుకు జడవాల్సిందే. అలాంటి రేవంత్ లో మరో ఆసక్తికర కోణం ఏమంటే.. ఒక అంతర్జాతీయ సమ్మిట్ లో ప్రసంగించటం ఒక ఎత్తు అయితే.. టైమ్లీగా మాట్లాడటం.. అందరి చూపు తన మీద పడేలా చేయటం మామూలు విషయం కాదు. అందుకు నిదర్శనంగా ఢిల్లీలో జరుగుతున్న ఏఐ సమ్మిట్ లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని చెప్పాలి. తనకు ఇచ్చిన పదకొండు నిమిషాల సమయాన్ని అద్భుతంగా వినియోగించుకున్న రేవంత్.. ఏఐపై విజన్ ఎలా ఉండాలి? పాలసీ పరంగా ప్రభుత్వాలుఏం చేయాలి? భారతదేశం ఏం చేస్తే బాగుంటుంది? లాంటి ప్రశ్నల్ని సంధించకుండా.. స్పష్టమైన సూచనలు చేయటం విశేషం. ఆయన ప్రసంగంలోని స్పష్టత జాతీయ, అంతర్జాతీయ అధినేతలతో పాటు.. టెక్ ప్రపంచంలో దిగ్గజాలు అనే వారిని సైతం సీఎం రేవంత్ వైపు చూసేలా చేశాయి. అందుకు తగ్గట్లే.. సీఎం రేవంత్ ప్రసంగం ముగిసిన తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ చప్పట్లు కొట్టటం మాత్రమే కాదు.. అభినందన పూర్వకంగా వ్యవహరిచటం హైలెట్ గా చెప్పాలి. అంతేనా.. సీఎం రేవంత్ ప్రసంగం తర్వాత ఆయన్ను తన పక్క కూర్చీలో కూర్చోబెట్టుకొని మాట్లాడటం.. పలు అంశాల్ని చర్చించటం.. కార్యక్రమం జరిగిన అరగంట సేపు ఆయన పక్కన సీట్లోకూర్చొబెట్టుకోవటం లాంటివి కీలక పరిణామాలు ఎందుకు కావు? అలాంటి అంశాల్ని కవర్ చేయాల్సిన బాధ్యత జాతీయ మీడియాకు ఉండకపోవచ్చు. కానీ.. ప్రాంతీయ మీడియా.. అందునా తెలుగు మీడియా.. అదీ కాదనుకుంటే.. కనీసం తెలంగాణలోని ప్రధాన మీడియా సంస్థలైనా కవర్ చేయాలి కదా? ఆ అంశాల్ని ప్రస్తావించాలి కదా? అదేమీ చేయకుండా.. ఆయన స్పీచ్ ను యాంత్రికంగా.. సీఎంవో ఇచ్చిన పస లేని (పూర్తిగా కాకున్నా సీఎం రేవంత్ మాట్లాడినంత ఎఫెక్ట్ తరహాలో) ప్రెస్ నోట్ ను ఇచ్చేస్తే ఏం బాగుంటుంది? దేశ ప్రధాని మోడీని ఆకర్షించటంతో పాటు.. ఇతర దేశాధినేతలు సైతం సీఎం రేవంత్ ప్రసంగానికి ఫిదా అయినట్లుగా ఏఐ సమ్మిట్ లో జరిగిన పరిణామాలు ఏవీ తెలుగులోని దిగ్గజ మీడియా సంస్థల చూపు పడకపోవటం దేనికి నిదర్శనం?

## అయినా తగ్గని ట్రంప్



వాషింగ్టన్: ప్రపంచదేశాలపై పది శాతం దిగుమతి సుంకాన్ని విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు. 10 శాతం గ్లోబల్ టారిఫ్ జీవోపై సంతకం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ట్రుత్ సోషల్ వేదికగా ఆయన ఈ ప్రకటన చేశారు. ఓవల్ ఆఫీసు నుంచి గ్లోబల్ టారిఫ్‌పై సంతకం చేయడం గర్వంగా ఉందని, అన్ని దేశాలపై పది శాతం సుంకం విధించనున్నామని, తక్షణమే ఈ నిర్ణయం అమలులోకి వస్తుందని ట్రంప్ అన్నారు. సెక్షన్ 122 కింద గ్లోబల్ టారిఫ్ చట్టాన్ని రూపొందించనున్నట్లు ఇటీవల ట్రంప్ పేర్కొన్న విషయం తెలిసిందే.

## తిరుమలలో పోటెత్తిన భక్తులు

తిరుమల (మెట్రోన్యూస్): తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. కొండపై భక్తుల రద్దీ అనూహ్యంగా పెరగడంతో సర్వదర్శనానికి ఏకంగా 18 నుంచి 20 గంటల సమయం పడుతోంది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని కంపార్ట్‌మెంట్లు పూర్తిగా నిండిపోయి, క్యూలైన్లు బయట శిలాతోరణం వరకు విస్తరించాయి. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) శనివారం ఉదయం వెల్లడించిన వివరాల ప్రకారం, శుక్రవారం ఒక్కరోజే 68,156 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

# ఢిల్లీకి ఉగ్ర ముప్పు



## నిఘా వర్గాల హెచ్చరికలు

ఢిల్లీ (మెట్రోన్యూస్): ఢిల్లీ నడిబొడ్డున మళ్లీ పేలుళ్ల మోత మోగించేందుకు ఉగ్రవాదులు పొంచి ఉన్నారన్న వార్త కలకలం రేపుతోంది. గత నవంబర్‌లో ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు దాడి గాయాలు ఇంకా పచ్చిగా ఉండగానే, లష్కరే తొయిబా మరోసారి అదే ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకోవడం భద్రతా సంస్థలను ఆందోళనకు గురిచేస్తోంది. ఇస్లామాబాద్ మసీదు దాడిని సాకుగా చూపి, భారత్‌లో అశాంతి సృష్టించేందుకు ఐఈడీలతో విరుచుకుపడే అవకాశం ఉందన్న నిఘా వర్గాల నివేదికతో దేశ రాజధానిలో భద్రతను కట్టుదిట్టం చేశారు.

దేశ రాజధాని ఢిల్లీని మరోసారి నెత్తుటి మడుగులో ముంచేందుకు పాకిస్థాన్ కేంద్రంగా పని చేస్తున్న ఉగ్రవాద సంస్థ లష్కరే తొయిబా భారీ కుట్రకు ప్లాన్ చేస్తోంది. చారిత్రక కట్టడం ఎర్రకోటతో పాటు చాందినీ చౌక్‌లోని ప్రసిద్ధ దేవాలయాలు, దేశవ్యాప్తంగా ఉన్న కీలక మతపరమైన ప్రదేశాలే లక్ష్యంగా ఐఈడీ పేలుళ్లకు ఉగ్రవాదులు స్కెచ్ వేసినట్లు భారత నిఘా వర్గాలు హెచ్చరించాయి.



## డేటా రికవరీ కష్టమే

హైదరాబాద్ (మెట్రోన్యూస్): హైదరాబాద్ నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో ఈనెల 7 అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ అగ్నిప్రమాద కేసులో కీలక పరిణామం చేటుచేసుకుంది. తాజాగా ఈ ఫైర్ యాక్సిడెంట్‌లో దగ్ధమైన ఫైల్స్‌పై నాగ్‌పూర్ స్పెషల్ టీమ్ కీలక ప్రకటన చేసింది. ప్రమాదంలో మొత్తం 1100 ఫైల్స్ అగ్నికి ఆహుతైనట్లు గుర్తించామని పేర్కొంది. మంటల్లో కాలిపోయిన ఫైల్స్ రికవరీకి ప్రయత్నించామని.. డేటా రికవరీ చేయడం సాధ్యం కాదని తేల్చేసింది. ప్రమాదంలో మొత్తం 50 కంప్యూటర్లు, తీవ్రమైన నేరాల్లో పోలీసులు సేకరించిన సాంకేతిక ఆధారాలను సీజ్ చేసిన హార్డ్ డిస్కులు దగ్ధమైనట్లు తమ రిపోర్టులో వెల్లడించింది. దగ్ధమైన ఫైల్స్‌లో ఒక కీలక కేసుకు ఆధారాలు కూడా ఉన్నట్లు సమాచారం. రాష్ట్రంలో ప్రకంపనలు సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించిన శాక్ష్మ్యయ ఆధారాలు కూడా ఈ ఫైర్ యాక్సిడెంట్‌లో కాలి బూడిదైనట్లు తెలిసింది.

## మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు!

హైదరాబాద్ (మెట్రోన్యూస్): దేశంలో బంగారం ధరలు మళ్లీ పెరుగుతున్నాయి. ఈ వారం మధ్యలో కాస్త తగ్గుముఖం పట్టిన పసిడి, శనివారం ఉదయం మరోసారి పెరిగింది. తెలుగు రాష్ట్రాల్లోని ముఖ్య నగరాలైన హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం (10 గ్రాములు) ధర రూ.1,57,380 వద్ద స్థిరపడింది.

## నెలాఖరు వరకు పత్తి కొనుగోళ్లు




హైదరాబాద్ (మెట్రోన్యూస్): రాష్ట్రంలోని పత్తి రైతులకు ఊరట లభించింది. ఈ నెలాఖరు వరకు కొనుగోళ్లు చేపట్టనున్నట్లు సీసీఐ తెలిపింది. పత్తి కొనుగోళ్ల గడువును పొడిగించాలంటూ ఇటీవల వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కోరారు. ఈక్రమంలోనే కేంద్ర జౌళిశాఖకు అధికారులు లేఖ కూడా రాశారు. దీంతో గడువు పొడిగిస్తున్నట్లు సీసీఐ తెలిపింది.



## ఇంటర్ బోర్డు ముట్టడిలో జాగృతి

హైదరాబాద్ (మెట్రో న్యూస్):విద్యార్థుల సమస్యపై తెలంగాణ జాగృతి విద్యార్థి నాయకులు శనివారం నాడు నాంపల్లిలోని ఇంటర్మీడియట్ బోర్డును ముట్టడించారు. అనుమతి లేని ఇంటర్ కాలేజీలకు బోర్డు కొమ్ముకాస్తోందని ఆరోపించారు. ఇంటర్ బోర్డు విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని విద్యార్థి నాయకులు మండిపడ్డారు. అనుమతి లేని కాలేజీల్లో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా పరీక్షలు రాసేందుకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు.

## కేపీహెచ్‌బి పద్మావతి ప్లాజాలో అగ్ని ప్రమాదం



హైదరాబాద్ (మెట్రోన్యూస్): కేపీ హెచ్బీ పోలీస్ స్టేషన్ పరిధి పద్మావతి ప్లాజా సెంటర్లో గ్రౌండ్ ఫ్లోర్లోని మొబైల్ షాపులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం సంభవించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.

# కామారెడ్డిలో రాజకీయ రగడ



కామారెడ్డి (మెట్రోన్యూస్): బీజేపీ, కాంగ్రెస్ నేతల బహిరంగ చర్చ నేపథ్యంలో కామారెడ్డిలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూముల కబ్జా వ్యవహారంపై రెండు పార్టీల నేతలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నారు. ఈ వివాదంపై నిజానిజాలు తేల్చేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి సవాల్ విసిరారు. జిల్లా కేంద్రంలో హైటెన్షన్ నెలకొంది. తెలంగాణ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లతో ఉద్రిక్తత నెలకొంది. శిశుమందిర్ పాఠశాల వద్దకు కాంగ్రెస్, బీజేపీ నాయకులు చేరుకోవడంతో పోలీసులు భారీగా మోహరించారు. కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూముల విషయంలో ఇరుపార్టీల నాయకులు ఆరోపణలు చేసుకుంటున్నారు. ప్రభుత్వ కళాశాల భూములు, శిశుమందిర్ పాఠశాల, అరోరా కాలేజ్ విషయంలో కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలపై తాను చర్చకు సిద్ధమని ఎమ్మెల్యే రమణారెడ్డి తెలిపారు. కామారెడ్డి ప్రజలకు నిజాలు తెలియాల్సిన అవసరం ఉందని, సాక్ష్యాధారాలతో చర్చకు రావాలని ఎమ్మెల్యే సవాల్ విసిరారు. శిశుమందిర్ వేదికపై బహిరంగ చర్చకు రెండు పార్టీలు సిద్ధమయ్యాయి. ఇరు పార్టీల నేతల సవాళ్లతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి క్యాంప్ ఆఫీసు వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం నుంచే ఎమ్మెల్యేను హౌజ్ అరెస్ట్ చేశారు. క్యాంప్ ఆఫీస్ నుంచి ఎమ్మెల్యే బయటకు రాకుండా నిర్బంధంలో ఉంచారు. ఉద్రిక్తతల నేపథ్యంలో బీజేపీ ఎమ్మెల్యే రమణారెడ్డి ప్రకటన విడుదల చేశారు. ఎవరూ కూడా శిశుమందిర్ వద్దకు రావొద్దని తెలిపారు. ఇది తన కుటుంబంపై చేసిన ఆరోపణ అని, తానే నిరూపించుకుంటానని ఆయన అన్నారు.

# గాంధీభవన్ ముట్టడికి బీజేపీ యువమోర్చా యత్నం



హైదరాబాద్ (మెట్రో న్యూస్): ఢిల్లీలో జరుగుతున్న ఏఐ ఇంపాక్ట్ సదస్సులో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు అర్ధనగ్న ప్రదర్శన చేసినందుకు నిరసనగా బీజేపీ యువమోర్చా నాయకులు శనివారం గాంధీభవన్ ముట్టడికి ప్రయత్నించారు. భారీ సంఖ్యలో గుమిగూడిన మోర్చా కార్యకర్తలు నాంపల్లిలోని రాష్ట్ర పార్టీ కార్యాలయం నుంచి బయలుదేరి గాంధీభవన్ వైపు వెళ్లేందుకు సిద్ధపడటంతో... పోలీసులు అడ్డుకున్నారు. రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు యత్నించిన మోర్చా కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులకు, యువ మోర్చా కార్యకర్తల మధ్య వాగ్వాదం జరిగింది. యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు గణేష్ కుండె, ఇతర నేతలను అరెస్టు చేసి తరలించారు. పోలీసుల ప్రవర్తనపై రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పోలీసులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లా వ్యవహరించారని విమర్శించారు. సీఎం మెప్పు కోసం యవమోర్చా నాయకులను దుర్భాషలాడినిపోలీసులపై క్రిమినల్ చర్యలు చేపట్టాలని, సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

కృషితోనాస్తి దుర్భిక్షం

మెట్రో ఈవినింగ్స్

4, హైదరాబాద్ ఆదివారం ఫిబ్రవరి 22, 2026

# దేశ ప్రతిష్ఠను దిగజార్చారు..
# దగ్గు మందు కంపెనీపై సుప్రీం ధ్వజం

ఇటీవలి కాలంలో సంచలనం రేపిన చిన్న పిల్లల దగ్గు మందు మరణాలపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. నాణ్యతా ప్రమాణాలు లేని ఔషధాల తయారీ, అమ్మకంతో పాటు అనేక ఉల్లంఘనలకు పాల్పడిన సంబంధిత సంస్థ సహా దాని అధికారులు కొందరికి సమన్లు జారీ చేసింది. వారు చేసిన పనితో దేశ ప్రతిష్ఠ దిగజారిందని మండిపడింది. దగ్గు మందు కారణంగా సంభవించిన మరణాలతో ఎలాంటి చెడ్డ పేరు వచ్చిందో తెలుసా? అంటూ నిలదీసింది. భారత ఫార్మా సంస్థ తయారు చేసిన దగ్గు మందు (సిరప్) కారణంగా ఉజ్బెకిస్థాన్ లో 18 మందికి పైగా పిల్లలు చనిపోవడం తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో స్టాండర్డ్ క్వాలిటీ (ప్రామాణిక నాణ్యత) లేని ఔషధాలు తయారీ అమ్మకం, వివిధ నిబంధనల ఉల్లంఘనలపై దాఖలైన పిటిషన్ ను సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జోయ్ మాల్య బాగ్చి, జస్టిస్ విపుల్ ఎం.పంచోలిలతో కూడిన ధర్మాసనం విచారించింది. ఫార్మా సంస్థ, కొందరు అధికారులకు జారీ చేసిన సమన్ల రద్దుకు నిరాకరించింద్. మీకు డబ్బే ముఖ్యమా? విచారణ సందర్భంగా సుప్రీం ధర్మాసనం తీవ్ర పదజాలంతో విరచుకుపడింది. మీకు డబ్బే ముఖ్యమా? డబ్బు కోసమే ఈ వ్యాపారం చేస్తున్నారా? మీ చర్య కారణంగా దేశ ప్రతిష్ఠ దెబ్బతింటోంది.. అని నిప్పులు చెరిగింది. కాగా, తమ క్లయింట్ సంస్థ తయారు చేసిన సిరప్ వాడినందుకే మరణాలు సంభవించాయని చెప్పేందుకు ఎలాంటి రికార్డులూ లేవని ఫార్మా సంస్థ తరపు న్యాయవాదులు వ్యాఖ్యానించారు. కాగా, ఈ కేసులో ఫార్మా సంస్థ, కొందరు అధికారులపై 2024 జనవరిలో యూపీలోని గౌతమ బుద్ధ నగర్ చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ సమన్లు జారీ చేశారు. వీటిని

## //ఎడిటోరియల్//

సవాల్ చేస్తూ ఫార్మా కంపెనీ, అధికారులు వేసిన పిటిషన్లను అలహాబాద్ హైకోర్టు కొట్టివేసింది. ఈ మేరకు ఆ న్యాయస్థానం జారీ చేసిన తీర్పులో జోక్యం చేసుకునేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఆ సంస్థ ఔషధం విషపూరితమే.. అలహాబాద్ హైకోర్టులో దాఖలైన పిటిషన్ పై విచారణ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ తరపు న్యాయవాది గతంలో వాదిస్తూ.. సంబంధిత ఫార్మా సంస్థ తయారు చేసిన ఔషధం విషపూరితం అని ఉజ్బెకిస్థాన్ లో తేలిందని తెలిపారు. ఈ కారణంగానే 18 మంది పిల్లలు చనిపోయారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే కోర్టు.. సమన్ల ఉత్తర్వులను హైకోర్టు సమర్థించుకుంది. ఉజ్బెక్ తో పాటు గాంబియాలోనూ ఉజ్బెకిస్థాన్ లోనే కాక భారత్ లో తయారైన దగ్గు మందుల కారణంగా ఆఫ్రికా దేశం గాంబియాలోనూ పెద్ద ఎత్తున మరణాలు సంభవించాయి. ఆ దేశంలో ఏకంగా 70 మంది పిల్లలు మరణించారు. దీంతో భారత సుప్రీంకోర్టు సంబంధిత ఫార్మా సంస్థలను తీవ్రంగా తప్పుబట్టింది. అటు కేంద్ర ప్రభుత్వం కూడా స్పందించి.. ఆయా కంపెనీల అనుమతులను రద్దు చేసింది. క్రిమినల్ కేసులు నమోదు చేసింది. చిన్నారులకు దగ్గు మందు ఇచ్చే విషయంలో వైద్యుల సలహా తప్పనిసరి అని కేంద్ర ఆరోగ్య శాఖ సూచించింది. మరోవైపు దగ్గు మందులో డై ఇథిలీన్ గ్లైకాల్, ఇథిలీన్ గ్లైకాల్ అనే విషపూరిత రసాయనాలు కలవడంతో మరణాలు సంభవిస్తున్నట్లు పరిశీలనలో తేలింది. ఈ రసాయనాలు... కిడ్నీలు దెబ్బతినేందుకు కారణమవుతాయని స్పష్టమైంది. –మధ్యప్రదేశ్ లోని ఛింద్వారా జిల్లాలో కోల్డ్ రీఫ్ సిరప్ తాగి 22 మంది పైగా చిన్నారులు చనిపోయారు. దీనిని తమిళనాడుకు చెందిన ఫార్మా సంస్థ తయారుచేసింది. దీంతోపాటు రెడ్నెక్స్ ఫార్మాస్యూటికల్స్, రి లైఫ్ ఔషధాలను బ్యాన్ చేశారు.

## తెంగ్లీష్ తెగులు

తెలుగుకు పట్టింది ఇంగ్లీష్ తెగులు
ఆంగ్లము లేనిదే ఆంధ్రము లేదు
తెలుగు సంక్రమణ తెంగ్లీష్‌గా మారె
ఆంధ్రము అనాధగా దిగులైపాయె
అమ్మ నేర్పిన భాష భారమైపోయింది
తెలుగు వాక్యం బంగారమైపోయె !
తెలుగు మాట్లడినోడు అజ్ఞాని అని..
అవహేళన చేసే అకాలాలొచ్చె
అమ్మ భాష అంటే అలుసైపాయె
ఆంధ్ర పదాలు అంతరించిపోయే
అన్ని భాషలందు తెలుగు 'లెస్' ఆయన
తెలుగును అడిగే నాధుడే కరువాయె !
ఆంగ్ల నందన వనంలో..
ఆంధ్రము కలుపు మొక్కై మిగిలె
ఇంగ్లీషు మాధ్యమ చదువులే..
తొడుగుతున్నాయి విదేశీ రెక్కలు
ఆంగ్లం అనర్గళంగా మాట్లాడేటోడు..
అతి తెలివి తెలుగోడై వెలిగి మురిసె !
మాతృభాష అమ్మంత కమ్మన..
అమ్మ నేర్పిన పలుకు బహుతియ్య
తెలుగు తల్లి మెడన వేయాలి..
ఆంధ్ర అక్షర నీరాజనాల మాల
ప్రపంచమంతటా ప్రతిధ్వనించాలి..
అచ్చ తెలుగు తేట పలుకుల ఊటలు
అమ్మ ఆప్యాయత పంచిన దేవత..
తెలివిని పెంచిన దేవత తెలుగు తల్లి !

–మధుపాళీ, 9949700037

# విద్యార్థుల వ్యక్తిత్వ వికాస నెలవు స్కౌట్స్ అండ్ గైడ్స్




స్కౌటింగ్ ఆలోచనలకు తుది రూపమిచ్చి వ్యవస్థాపకుడిగా పేరుగాంచిన రాబర్ట్ బాడెన్ పోవెల్‌తో పాటు వారు సహధర్మచారిణి ఓలావె బాడెన్ పోవెల్ జన్మదినం 22 ఫిబ్రవరి (1857) సందర్భంగా ప్రతి ఏట 22 ఫిబ్రవరిన ప్రపంచవ్యాప్తంగా విద్యాలయాల్లో "ప్రపంచ స్కౌట్స్ దినోత్సవం లేదా వరల్డ్ స్కౌట్స్ డే" పాటించడం ఆనవాయితీగా మారింది. విశ్వ స్కౌటింగ్ సంఘాలతో పాటు భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థలు ఘనంగా ఈ వేడుకలను నిర్వహిస్తున్నాయి. 1908లో బాయ్ స్కౌట్స్‌ను ప్రారంభించిన రాబర్ట్ బాడెన్ పోవెల్, 1910లో గర్ల్స్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌ను స్థాపించారు. విద్యార్థుల్లో శారీరక దృఢత్వం, మానసిక పరిపక్వత, దేశభక్తి, వ్యక్తిత్వ విస్తారం, ప్రతికూలతలును ఎదుర్కోవడం, ఆధ్యాత్మిక అనుభూతులు పెంచడమే లక్ష్యంగా పాఠశాల

## మెట్రో తెలంగాణ చావడి




బాలలకు సైనిక శిక్షణ తరహాలో స్కౌట్స్ అండ్ గైడ్స్ గొడుగు కింద శాక్ష్మయ శిక్షణను అనాదిగా అందించడం జరుగుతున్నది. ప్రపంచ స్కౌట్స్ దినోత్సవంలో భాగంగా విద్యార్థులు, స్కౌట్ ఆఫీసర్లు, విద్యాలయాలు ఘనంగా వేడుకలను నిర్వహిస్తున్నారు. భారత్‌లో స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమం :భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విశిష్ట సేవలను గుర్తించిన ఐరాస ప్రస్తుతిస్తూ "శాంతి దూత లేదా సందేశకులు"గా గుర్తించడం ముదావహం. భారత ప్రభుత్వ చొరవతో 1950లో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రారంభం కావడంతో పాటు 1951లో ఆల్ ఇండియా గర్ల్స్ గైడ్స్ సంస్థ ఏర్పడింది. నేడు దేశవ్యాప్తంగా 57 లక్షల పిల్లలు స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణను పొందుతున్నారు. భారత్ స్కౌట్స్‌లో 3 – 5 ఏండ్ల పిల్లల్ని బన్నీస్‌గా, 5 – 10 ఏండ్ల విద్యార్థులను కబ్స్‌గా, 10 – 17 ఏండ్ల విద్యార్థులను స్కౌట్స్‌గా, 17 – 25 ఏండ్ల యువతను రేంజర్స్‌గా పిలవడం జరుగుతుంది. తెలుగు రాష్ట్రాల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 18,510 మంది స్కౌట్స్, 15,150 మంది గైడ్స్‌గా శిక్షణ పొందుతుండగా, తెలంగాణలో 9,145 మంది స్కౌట్స్, 6,489 మంది గైడ్స్ శిక్షణ పొందుతున్నారు. నిస్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ తీసుకున్న విద్యార్థులు ఇతర విద్యార్థులతో పోల్చితే స్పష్టమైన గుణాత్మక తేడాను గమనించవచ్చు. బాధ్యత కలిగిన రేపటి పౌర సమాజ స్థాపనకు నేటి బాలలను తగు రీతిలో మలుచుకోవడానికి ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్‌లతో పాటు స్కౌట్స్ అండ్ గైడ్స్ కూడా అమూల్య సేవలను అందించడం హర్షణీయం. 22 ఫిబ్రవరి రోజున "ప్రపంచ ఆలోచనా దినం లేదా వరల్డ్ థింకింగ్ డే"ను కూడా పాటించడం జరుగుతుంది. గర్ల్ గైడింగ్, గర్ల్ స్కౌటింగ్ చిన్నారులను వినియోగించుకొని వరల్డ్ థింకింగ్ డే నిధులను కూడా సమీకరించడం జరుగుతుంది. వరల్డ్ థింకింగ్ డే–2026 ఇతివృత్తంగా "అవర్ ఫ్రెండ్‌షిప్" అనే అంశాన్ని తీసుకొన్నారు.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి


## మెట్రో ఇలవేల్పు



# యాద మహర్షి కోరిక మేరకు ఐదు రూపాల్లో వెలిసిన లక్ష్మీనరసింహస్వామి

యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహస్వామివారి ఆలయ స్థల పురాణం గురించి తెలుసుకుందాం. ఋష్యశృంగ మహర్షి, శాంత దంపతుల పుత్రుడే.. యాద మహర్షి. ఆయనకు చిన్నప్పటి నుంచి ఉగ్ర రూపుడైన నరసింహ స్వామిని చూడాలనే కోరిక ఉండేదట. తన మనోభీష్టాన్ని ఎలాగైనా నెరవేర్చుకోవాలనే తపనతో లక్ష్మీ నరసింహస్వామి గురించి తపస్సు చేయాలని యాద మహర్షి భావించాడు. యాద మహర్షి తపః ఫలంగానే ఈ యాదగిరిగుట్ట నరసింహ క్షేత్రం ఆవిర్భవించిందని ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. లక్ష్మీనరసింహస్వామి కోసం యాద మహర్షి.. ఒక సింహా కారంలో ఉన్న గుహలో తపస్సు చేశాడట. ఆ సమయంలో ఆ గుహకు ఆంజనేయస్వామి రక్షకుడుగా ఉన్నాడని చెబుతారు. అందుకే యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయానికి క్షేత్రపాలకుడిగా ఆంజనేయస్వామి పూజలందుకుంటున్నాడు. గ్రహ పీడితులు, మానసిక వ్యాధులతో ఇబ్బంది పడేవారు ఇక్కడ ఆంజనేయస్వామిని దర్శించి పూజిస్తే అన్ని రకాల దోషాల నుంచి విముక్తులవుతారని విశ్వాసం. ఇక యాద మహర్షి తపస్సుకు ఫలితంగా నరసింహస్వామి 5 రూపాల్లో సాక్షాత్కరించాడట. ఆ ఐదు రూపాలేంటంటే.. జ్వాలా నరసింహుడు, యోగ నరసింహుడు, గండ భేరుండ నరసింహుడు, ఉగ్ర నరసింహుడు, లక్ష్మీ నరసింహుడు. మహర్షి కోరిక మేరకు స్వామివారు ఆ 5 రూపాల్లో వెలసి ఉండిపోయారని ఆలయ స్థల పురాణం చెబుతోంది.





# శ్రీ రంగనాథుడు విశ్రాంతి కోసం వచ్చి కావేరి నది ఒడ్డున కొలువుదీరాడట..

కర్ణాటక జిల్లాలోని మాండ్య పట్టణంలో గల రంగనాథ స్వామి క్షేత్ర స్థల పురాణం గురించి తెలుసుకుందాం. పూర్వం గౌతమ మహర్షి ఈ ప్రాంతంలో శ్రీ మహావిష్ణువు కోసం తపస్సు చేసాడట. గౌతముని తపస్సుకు మెచ్చిన శ్రీ మహా విష్ణువు ప్రత్యక్షమయ్యాడట. మహర్షిని ఏ వరం కావాలో కోరుకోమనగా, స్వామిని శయన రూపంలో చూడాలని ఉందని కోరుకున్నాడం! సరేనన్న స్వామివారు.. శ్రీరంగనాథునిగా అవతరించి గౌతమ మహర్షికి దర్శనమిచ్చాడం! అనంతరం విశ్రాంతి తీసుకోదలిచాడట. దాని కోసం సరైన ప్రదేశం కోసం వెతుకుతూ కావేరి నది ఎదురుగా ఉన్న ప్రదేశాన్ని ఎంచుకున్నాడట.

అక్కడ విశ్రాంతి తీసుకుంటూ అక్కడే వెలసి ఉండిపోయాడు. అందుకే ఈ ప్రాంతానికి శ్రీరంగపట్నం అనే పేరు వచ్చిందని చెబుతారు. అయితే కొన్ని రోజులకు శ్రీ రంగపట్నానికి తిరుమలయ్య అనే విష్ణు భక్తుడు స్థానిక అధికారిగా వచ్చాడు. శ్రీరంగనాథ ఆలయాన్ని తిరుమలయ్య నిర్మించాడు. రంగనాథుడు మొదట ఇక్కడే కొలువు తీరాడు కాబట్టి ఈ క్షేత్రానికి ఆదిరంగ క్షేత్రమని పేరు వచ్చిందని చెబుతారు. అటు తరువాత ఈ క్షేత్రాన్ని హొయసల, విజయనగర రాజులు అభివృద్ధి



చేశారు. హొయసల రాజైన విష్ణువర్ధనుడు ఈ ప్రాంతాన్ని విశిష్టాద్వైతకర్త అయిన శ్రీ రామానుజాచార్యులకు దానంగా ఇచ్చాడు. దీంతో ఇది అగ్రహారంగా మారింది.

మెట్రో

నాగర్‌కర్నూల్
గద్వాల
వనపర్తి
నారాయణపేట

5

ఉమ్మడి
మహబూబ్‌నగర్

హైదరాబాద్ ఆదివారం ఫిబ్రవరి 22 2026

## డాక్టర్ భీమ్ భరత్ ను అభినందించిన తెలంగాణ గవర్నర్



నాగర్ కర్నూల్ బ్యూరో:---( మెట్రో న్యూస్: ఫిబ్రవరి 21) గత నెల జనవరి 26-2026న 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా డిల్లీ ఎర్రకోట దగ్గర నిర్వహించే పరేడ్ పాల్గొన్న నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం,పాలెం గ్రామానికి చెందిన అడ్వకేట్ బోనాసి రామ్ చందర్ కొడుకు ఏ వి ఎం మెడికల్ కాలేజీ (ములుగు) లో ఎం బి బి ఎస్ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థి డాక్టర్ భీమ్ భరత్ ను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ అభినందించారు. తెలంగాణ రాష్ట్రం నుండి పరేడ్ కు ఎంపికైన ఏకైక విద్యార్థి భీమ్ భరత్ కు గవర్నర్ ద్వారా సన్మానం చేయడం పట్ల కుటుంబ సభ్యులు, పాలెం గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

## నల్లమలలో రోడ్డు ప్రమాదం.

మెట్రో న్యూస్ అచ్చంపేట (ఫిబ్రవరి 21):అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం వటవర్లపల్లి సమీపంలో శ్రీశైలం-హైదరాబాద్ ప్రధాన రహదారిపై శుక్రవారం రాత్రి ఆర్టీసీ బస్సును మినీ ట్రావెల్స్ ఢీకొన్న ప్రమాదంలో 18 మందికి తీవ్ర గాయాలు కాగా అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రిక తరలించారు. అందులో లక్ష్మయ్య అనే వ్యక్తి పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ తరలించారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ ఘట్కేసర్ ప్రాంతానికి చెందిన కుటుంబ సభ్యులు హైదరాబాద్ నుంచి దైవదర్శనానికి వెళ్తున్న క్రమంలో మార్గమధ్యంలో గల మైసిగండి, మద్దిమడుగు, దేవాలయాలకు వెళ్లి అనంతరం శ్రీశైలం బయలుదేరారు. శ్రీశైలం వెళ్తున్న మార్గమధ్యలో గల వటవర్లపల్లి సమీపంలోని రాసమల్ల బావి వద్ద ఎదురుగా వస్తున్న మహబూబ్నగర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ప్రమాదం సంభవించిందని, క్షతగాత్రులను 108 అంబులెన్స్ వాహనాల్లో అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

# ఆర్థిక కష్టాల్లోనూ సంక్షేమానికి పెద్దపీట.

**అర్హులందరికీ పారదర్శకంగా సంక్షేమ ఫలాలు.**
**ఎవరైనా డబ్బులు అడిగితే నాకే ఫిర్యాదు చేయండి.**
**కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీలో రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక,సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు.**



నాగర్ కర్నూల్ బ్యూరో:---(మెట్రో న్యూస్: ఫిబ్రవరి 21) పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని,అర్హులైన లబ్ధిదారులందరికీ పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తామని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో ఎవరైనా డబ్బులు అడిగితే సహించేది లేదని, నేరుగా నాకు ఫిర్యాదు చేయండి అని స్పష్టం చేశారు.కొల్లాపూర్ క్యాంప్ కార్యాలయంలో శనివారం నియోజకవర్గానికి చెందిన 180 మంది లబ్ధిదారులకు 1.81 కోట్ల రూపాయల కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను మంత్రి జూపల్లి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం అనేక పేద ప్రజలకు అండగా ఉంటూ ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు.ఆడపిల్ల పెళ్లిలకు మేమున్నామని భరోసా ఇస్తూ ప్రభుత్వం పేదింటి అడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని చెప్పారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మితిమీరిన అప్పుల వల్ల కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ లబ్ధిదారులకు తులం బంగారం ఇవ్వలేకపోతున్నామని తెలిపారు. ఏది ఏమైనా అందరికీ సమాన న్యాయం చేయడం, నిరుపేదల కుటుంబాలు వెలుగులు నింపడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ముందుకు పోతున్నదని మంత్రి చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం,సంక్షేమం అభివృద్ధిపై దృష్టి సారించినట్లు తెలిపారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని అన్నారు . ప్రతి ఇంటికి ఇల్లాలే వెలుగని, మహిళ లక్ష్మీ పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ 10 లక్షలకు ఆరోగ్య శ్రీ పెంపు,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, పేదల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందుతున్నాయన్నారు. ఉచిత బస్సు సౌకర్యం ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తున్నామని తెలిపారు.సన్న బియ్యం పథకాన్ని దేశంలో ఎక్కడా లేని విధంగా అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.అర్హులైన వారికి నూతన రేషన్ కార్డులు అందజేస్తున్నామని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని,అర్హులు అధైర్య పడాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు.రైతుల సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఉచిత విద్యుత్,సాగునీరు,పెట్టుబడి సహాయం,మద్దతు ధర వంటి వాటిని ప్రవేశపెట్టి రైతులకు ఇబ్బంది లేకుండా ప్రజా ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు.

## ఆరగిద్దలో సైబర్ నేరాల నియంత్రణ అవగాహన సదస్సు

గట్టు మండలం (మెట్రో న్యూస్ ఫిబ్రవరి 21): జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం ఆరగిద్ద గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లి తండ్రులతో సమావేశం,మరియు సైబర్ నేరాల నియంత్రణ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గట్టు ఎస్ ఐ శేఖర్ గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ.. అనుమానిత వ్యక్తులకు ఓటీపి చెప్పడం,ఆన్లైన్ గేమ్స్,లాంటి వాటికి దూరంగా ఉండాలని, సైబర్ నేరగాళ్ల నుండి ఎలాంటి అనుమానిత ఫోన్ కాల్స్ వచ్చినా,వెంటనే 1930 అనే టోల్ ఫ్రీ నంబర్ కి ఫోన్



చేయాలని లేదా పోలీస్ వారికి సమాచార మివ్వాలని సూచించారు.సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అనంతరం గ్రామ సర్పంచ్ బాలకృష్ణ మాట్లాడుతూ..6-14 సంవత్సరాల పిల్లలు చదువుకోవడం రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని,కాబట్టి వారందరినీ పాఠశాలకు పంపించే బాధ్యత తల్లితండ్రులదేనని, పిల్లలను ప్రతి రోజు పాఠశాలకు పంపించాలని,చదువు కోవడం ద్వారా వారు భావి భారత పౌరులుగా ఎదిగి వారి భవిష్యత్తు అద్భుతంగా రూపుదిద్దుకుంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకాంత్,ఉప సర్పంచ్ ఎండి రఫీ,మరియు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

## ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు.



నాగర్ కర్నూల్ రూరల్:( మెట్రో న్యూస్:ఫిబ్రవరి 21)జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్ & కామర్స్ డిగ్రీ కళాశాలలో శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథులుగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సలహాదారుల కమిటీ సభ్యుడు ముచ్చర్ల దినకర్,క్లాస్మేట్ క్లబ్ వ్యవస్థాపకులు వాస రాఘవేందర్ పాల్గొన్నారు.స్థానికులు కౌన్సిలర్ రాజేశ్వరి బాస వెంకటేశ్వర్లు మురళీధర్ రావు అలాగే క్లాస్మేట్ క్లబ్ ప్రతినిధులైన నవీన్ సి సతీష్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు కవితాగనం పాటలు,వ్యాసరచన వంటి పోటీలో పాల్గొని బహుమతులు కొత్ర సంధ్య ప్రవీణ్ చే పొందారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి సభాధ్యక్షులు,కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.గీతాంజలి మాట్లాడుతూ మాతృభాషను పరిరక్షించుకోవాలని దాని వైవిధ్యాన్ని గొప్పతనాన్ని ప్రపంచానికి చాటాలని చెప్పారు.ముచ్చర్ల దినకర్ మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున భాషా సాంస్కృతిక కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని వాటికిసహకారం అందిస్తామన్నారు.వాస రాఘవేందర్ మాట్లాడుతూ తెలుగు మీడియం విద్యార్థులకు అండగా ఉంటామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ధర్మ హజీరా అధ్యాపకులు కృష్ణయ్య మల్లేష్ సుధాకర్ మౌనిక రిజ్వాన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భార్య సర్పంచ్ అయితే భర్త పెత్తనం దేనికి

మెట్రో న్యూస్ (జడ్చర్ల టౌన్) మహిళ సర్పంచ్ లున్న గ్రామాల్లో ఇంకా పతి సంస్కృతి కొనసాగుతుందా. ఈసారి నుంచైనా ప్రతి పశీథ మారుతుందా. అధికారం మహిళ నేతల చేతిలోనే ఉంటుందా. మళ్లీ ఊర్లో పరోక్షంగా భర్తలే అన్ని తామై వ్యవహరిస్తారా. నూతన మహిళా సర్పంచ్ లు ప్రమాణ స్వీకారాలు చేయడంతో గ్రామాల్లో కొత్త చర్చ. గ్రామపంచాయతీలో మహిళా రిజర్వేషన్ల వల్ల మహిళలు సర్పంచులుగా గెలుస్తున్నా. క్షేత్రస్థాయిలో వారి భర్తల అధిపత్యం కొనసాగడం ఓ సామాజిక సవాల్ గా మారింది ఇకనైనా ఈ పరిస్థితి. మారుతుందా లేదా. ప్రభుత్వాలు ఇప్పుడు సర్పంచ్ ప్రతి సంస్కృతి పై సీరియస్ గా ఉన్నాయి. అధికారిక సమావేశాలకు వారి బదులుగా భర్తలు హాజరైతే వారిపై చర్యలు తీసుకుంటామని ఉన్నంత అధికారులు హెచ్చరిస్తున్నారు. అయితే. ఎంతమంది భర్తలు ఈ నిబంధనలను పాటిస్తారన్నదే పెద్ద ప్రశ్న. చెక్ పవర్ మహిళా సర్పంచులకే ఉంటుంది. సంతకం పెట్టే అధికారం వారిదే కాబట్టి. పరిపాలనపై నియంత్రణ వారిదే ఉంటుందా. అనే చర్చ జరుగుతుంది. ఎందుకంటే మహిళలు సర్పంచులుగా గెలిచిన గ్రామాల్లో వారి భర్తలే తామే అని ముందుండి నడిపించాలని చూస్తుంటారు ఎన్నికల ఖర్చు అంతా భర్తలే భరించడం వల్ల. గెలిచిన తరువాత అధికారం తమదే అన్న ధీమా వారితో ఉంటుంది కానీ. అధికారికంగా. ప్రజలు ఎన్నుకున్నది. మహిళలనే కాబట్టి. అధికారం కూడా వారి దగ్గరే ఉండాలనే డిమాండ్ వినిపిస్తోంది. పోలీస్ స్టేషన్లు . మండల ఆఫీసులో చుట్టూ తిరగడం. మహిళలకు ఇబ్బందిగా ఉంటుందనే నేపంతో భర్తలు ఆ బాధ్యతలను తీసుకుంటున్నారు దీనివల్ల తెలియకుండానే పవర్ భర్తల చేతుల్లోకి వెళ్తోంది. కానీ ఈ కార్యకలాపాలలో వారిని కూడా భాగస్వామ్యం చేయాలని వాదనలు వినిపిస్తున్నాయి. ప్రజలు కూడా సర్పంచ్ ను కాకుండా ఆమె భర్తను సాంప్రదిస్తే ఈ ప్రతి సంస్కృతి ఇలాగే కొనసాగుతుంది అందువల్ల పరిస్థితుల్లో మార్పు రావాలి. భర్తలు సహాయకులుగా ఉండి నిర్ణయాధికారం మహిళలకు వదిలేసినప్పుడే. అసలైన మహిళ సాధికారత సాధ్యమవుతుంది

## మూడు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ ఘనవిజయం.. సీఎం అభినందనలు అందుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్.



మెట్రో న్యూస్ దేవరకద్ర నియోజకవర్గంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని సాధించిన అనంతరం ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీలను భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.
శనివారం హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే జీఎంఆర్, మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై విస్తృతంగా చర్చించారు. దేవరకద్ర నియోజకవర్గంలో పార్టీ సాధించిన విజయానికి గల కారణాలు, స్థానిక రాజకీయ పరిస్థితులు, భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్యమంత్రికి వివరించారు.నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఇచ్చిన మద్దతు ప్రభుత్వంపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నట్లు సమాచారం. మూడు మున్సిపాలిటీలలో పార్టీ అభ్యర్థులను గెలిపించడంలో కీలక పాత్ర పోషించిన ఎమ్మెల్యే జీఎంఆర్‌ను సీఎం అభినందించారు. ఈవిజయం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలాన్ని మరింత పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో దేవరకద్ర నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని ఆధిపత్యం ప్రదర్శించడాన్ని రాజకీయ విశ్లేషకులు గమనిస్తున్నారు. ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలతో నిరంతర సంబంధాలు, పార్టీ శ్రేణుల సమన్వయం విజయానికి ప్రధాన కారణాలుగా భావిస్తున్నారు.మరోవైపు, ఎన్నికల ఫలితాల అనంతరం సీఎం ను కలవడం ద్వారా నియోజకవర్గ అభివృద్ధికి మరింత ప్రాధాన్యత లభించే అవకాశాలు ఉన్నాయని స్థానిక నాయకులు అభిప్రాయపడుతున్నారు. నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పట్టణ అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుపై త్వరలోనే మరిన్ని నిర్ణయాలు తీసుకునే అవకాశముందని తెలుస్తోంది.మున్సిపల్ ఎన్నికల విజయంతో దేవరకద్ర నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడగా, రాబోయే రాజకీయ పరిణామాలపై ఈ ఫలితాలు ప్రభావం చూపనున్నాయని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# దళిత మహిళ విద్యాధికారిపై బెదిరింపులు... ఫిర్యాదుకు సిద్ధమైన ఎంఈఓ సరస్వతి

**విధి నిర్వహణలో అడ్డంకులు... ఎంఈఓ సరస్వతి పై కాంగ్రెస్ నాయకుల బెదిరింపుల ఆరోపణలు**

మెట్రో న్యూస్ జడ్చర్ల మండలంలోని మిడ్జిల్ మండల విద్యాధికారిని సరస్వతిపై బెదిరింపుల ఘటన కలకలం రేపింది. విధి నిర్వహణలో భాగంగా ప్రశ్నించినందుకు ఇందిరమ్మ కమిటీ సభ్యుడు రామ్ గౌడ్, సాక్షి దినపత్రిక రిపోర్టర్ మేడిపల్లి బాల్ రెడ్డి దుర్భాషలాడారని ఆమె ఆరోపించారు. ఈ విషయంపై మహిళా కమిషన్, మానవ హక్కుల సంఘం, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తానని ఎంఈఓ సరస్వతి తెలిపారు.మిడ్జిల్ మండలంలో గురువారం జరిగిన ఈ ఘటన వివరాల ప్రకారం, మండల విద్యాధికారి సరస్వతి కస్తూరిబా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొందరు ఉపాధ్యాయులు విధులను సక్రమంగా నిర్వహించడం లేదని, విద్యార్థులకు సరైన బోధన అందించడం లేదని ఆమె ఆగ్రహం వ్యక్తం



చేశారు. పరీక్షల సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు.తదనంతరం మధ్యాహ్న సమయంలో మండల కేంద్రంలో జరిగిన ఓ ప్రైవేటు కార్యక్రమానికి సరస్వతి హాజరయ్యారు. అక్కడ కొందరు ఉపాధ్యాయులు కూడా కనిపించడంతో, అనుమతి లేకుండా ప్రైవేటు కార్యక్రమాలకు ఎలా హాజరవుతున్నారని ఆమె ప్రశ్నించారు.ఈ విషయంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఓ ఉపాధ్యాయురాలి భర్త, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు రామ్ గౌడ్, ఆయనతో పాటు సాక్షి దినపత్రిక రిపోర్టర్ మేడిపల్లి బాల్ రెడ్డి ఎంఈఓ కార్యాలయానికి వెళ్లి ఆమెతో వాగ్వాదానికి దిగినట్లు సమాచారం. విధి నిర్వహణపై ప్రశ్నిస్తూ దుర్భాషలాడినట్లు సరస్వతి ఆరోపించారు.
దీనిపై స్పందించిన సరస్వతి, విధుల్లో లోపాలుంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయవచ్చని, కానీ విధి నిర్వహణలో ఉన్న అధికారిపై అసభ్యంగా మాట్లాడడం తగదని పేర్కొన్నారు. ఈ ఘటనతో తాను తీవ్ర మనోవేదనకు గురయ్యానని, సంబంధిత వ్యక్తులపై రాష్ట్ర మహిళా కమిషన్, మానవ హక్కుల సంఘం, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తానని తెలిపారు.దళిత మహిళా అధికారిగా విధులు నిర్వహిస్తున్న తనపై ఈ విధంగా బెదిరింపులకు పాల్పడడం బాధాకరమని, ఇటువంటి పరిస్థితుల్లో ఉద్యోగ బాధ్యతలు ఎలా నిర్వహించాలనే ఆందోళన వ్యక్తం చేశారు. కస్తూరిబా పాఠశాలలో కాంట్రాక్ట్ ఉద్యోగుల నియామకాల్లో కూడా స్థానిక రాజకీయ నాయకులు జోక్యం చేసుకుంటున్నారని ఆమె ఆరోపించారు

## దివ్యాంగుల కు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు

**వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**

మెట్రో న్యూస్ వనపర్తి దివ్యాంగులు సమాజంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి చెప్పారు. శనివారం వనపర్తి పాత వ్యవసాయ మార్కెట్ యార్డులో జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అర్హులైన దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీలో భాగంగా 40 ఉచిత త్రిచక్ర స్కూటీల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి హాజరై లబ్ధిదారులకు స్కూటీలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, దివ్యాంగులు సమాజంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. స్వయం ఉపాధి, విద్య, ఉపాధి అవకాశాల కోసం రవాణా సౌకర్యం చాలా అవసరమని, ఈ త్రిచక్ర స్కూటీలు వారికి రోజువారీ జీవనంలో పెద్ద ఉపశమనం కలిగిస్తాయని పేర్కొన్నారు. లబ్ధిదారులు ఈ వాహనాలను జాగ్రత్తగా వినియోగించుకొని స్వావలంబన సాధించాలని



సూచించారు. ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి మాట్లాడుతూ, దివ్యాంగుల సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలో ముందంజలో ఉందని తెలిపారు. సమాజంలో వారు ఇతరులపై ఆధారపడకుండా స్వతంత్రంగా జీవించేందుకు ఈ విధమైన కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. అవసరమైన వారికి మరిన్ని సౌకర్యాలు అందించే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వనపర్తి జిల్లాలో దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అందులో భాగంగానే ఈరోజు అర్హులైన దివ్యాంగులకు 40 త్రి చక్ర స్కూటీలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ప్రజాప్రతినిధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ సిబ్బంది మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పర్యవేక్షణ కరువైన వసతి గృహాలు



నాగర్ కర్నూల్ రూరల్:---- (మెట్రో న్యూస్:ఫిబ్రవరి 21)జిల్లాలోని వసతి గృహాలలో అధికారుల పర్యవేక్షన పడకేసిందని బిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మద్దెలబండ సాయిబాబు ఆవేదన వ్యక్తం చేశారు.కొందరు వసతి గృహ అధికారులు సమయ పాలన పాటించక పోవటంతో విద్యార్థులు రాత్రి వేలలలో బయట తిరుగుతున్నారని,చదువు పై శ్రద్ధ వహించడం లేదని,ఆహారపు మెను అమలు అవ్వడం లేదని జిల్లా యస్సీ అభివృద్ధి అధికారి ఉమాపతికి వినతి పత్రం అందజేశారు.పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నాయని, పర్యవేక్షణ అధికారులు నిర్లక్ష్యం వీడి,తనిఖీలు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నగేష్, కురుమూర్తి పాల్గొన్నారు.

## తిర్మాలాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు డా స్వప్న

మెట్రో న్యూస్:-(ఉప్పునుంతల నవంబర్ 21) ఉప్పునుంతల మండలం తిర్మలాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం సర్పంచ్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసిన మండల వైద్యాధికారి డాక్టర్ స్వప్న.వైద్య బృందం గ్రామ ప్రజలకు బీపీ, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించి అవసరమైనవారికి మందులు పంపిణీ చేశారు.అనంతరం ఆరోగ్య పరిరక్షణపై అక్కడికి వచ్చిన వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలోడిప్యూటీ సర్పంచ్ రేనయ్య, వార్డు మెంబర్స్ భీమయ్యా,హెల్త్ హెచ్ఇఓ ఆర్.మధు నాయక్, డాక్టర్ అభిలాష్, ఎంఎల్ఎచ్పీలు రాజు, ల్యాబ్ టెక్నీషన్ విజయ్, నవ్య,బిందు, రజిని, ఏఎన్ఎమ్లు, హెల్త్ అసిస్టెంట్ సుభాకర్, జగదీష్, ఆశా వర్కర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫర్టిలైజ్ యూరియా యాప్ తో
# రైతులు నానా అవస్థలు







### యాప్ లేకుండా నేరుగా ఇవ్వాలి
### యాప్ లో సెలెక్ట్ చేస్తే ఎర్రర్, టైం అవుట్, క్షణాల్లో మాయం
### ఎర్రబారుతున్న పొలాలు, రైతన్నల్లో గుబులు
### ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోని రైతులకు యూరియా నో

మెట్రో న్యూస్, సూర్యాపేట ప్రతినిధి: ఫర్టిలైజ్ యూరియా యాప్ తో రైతులు నానా అవస్థలు పడుతున్న దుస్థితి సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా నెలకొంది. గత ఖరీఫ్ సీజన్లో కూడా యూరియా సరిపోను యూరియా లభించక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ క్యూలైన్లో ఉండి యూరియా తీసుకున్న సంగతి తెలిసిందే.కాగా ఈ రబీ సీజన్ లో కూడా యూరియా సమస్య లేకుండా నేరుగా యూరియా దుకాణాల ద్వారా తీసుకోవచ్చు అనుకున్న రైతులకు నిరాశే ఎదురవుతుంది. ఫర్టిలైజ్ యూరియా యాప్ తో సమస్యతో రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. స్మార్ట్ ఫోన్ ఉన్నవాళ్లు యాప్ లో సెలెక్ట్ చేసి కొందరికే బుకింగ్ అయ్యి తీసుకుంటున్న పరిస్థితి. దరిమిలా స్మార్ట్ ఫోన్ ఉన్నప్పటికీ బుకింగ్ చేయడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యాప్ లో సెలెక్ట్ చేసినప్పటికీ టైం అవుట్, ఎర్రర్ కోడ్ తో యూరియా బుకింగ్ కాకపోవడంతో వారి పొలాలు ఎదుగుదల లేక ఎర్రబారుతున్నట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోని రైతులకు యూరియా దొరకని పరిస్థితి నెలకొంది. రైతుల నుంచి ఫిర్యాదులు రావడంతో ప్రభుత్వం ఆగమేఘాల మీద రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలని రైతులకు అవకాశం కల్పించింది. ఇదిలా ఉండగా నిరక్షరాస్యులైన కీప్యాడ్ సెల్ ఫోన్ వాడే వాళ్ళ పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. అధిక దిగుబడిని ఇస్తూ నేలను సారవంతం చేసే సేంద్రియ ఎరువులు, జీలుగ విత్తనాల మీద రైతులు ఆధారపడకుండా యూరియా చల్లితేనే వరి పొలం ఎదుగుదల, బలంగా పెరుగుతూ అధిక దిగుబడి ఉంటుందనే ఆసక్తి తో రైతన్నలు వాటి మీదనే ఆధారపడుతున్నారు. ఎకరానికి ఒక యూరియా కట్ట, 15 రోజులకు ఒకసారి యాప్ లో ఆన్లైన్ యూరియా బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించినప్పటికి యూరియా కొరత తీవ్రంగా ఉన్నట్లు విదితమౌతుంది. యాప్ తో కాకుండా నేరుగా గతంలో ఉన్న మాదిరిగా ఫర్టిలైజర్ దుకాణాల ద్వారా ప్రభుత్వం చొరవ చూపి గతంలో ఇచ్చినట్టుగా పాత పద్ధతి ప్రకారం యూరియా ను సరఫరా రైతులు కోరుతున్నారు.

### ఎన్.ఎస్.యు.ఐ ఆధ్వర్యంలో... ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు...



కొండమల్లేపల్లి, మెట్రో న్యూస్ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి సందర్భంగా ఎన్.ఎస్.యు.ఐ ఆధ్వర్యంలో శనివారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని శ్రీ క్రాంతి జూనియర్ కళాశాలలో ఎన్.ఎస్.యు.ఐ నాయకులు గుర్రపుతండ సర్పంచ్ రామావత్ సేవ నాయక్ ఆధ్వర్యంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామావత్ సేవ నాయక్ మాట్లాడుతూ శ్రీ సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూల మాల వేసి వారు చేసిన సేవలను గుర్తు చేసుకొని లంబాడీ, గిరిజన బిడ్డలకు సేవాలాల్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి హాజరు కావడం జరిగింది. వారు మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్, హింస పాపమని, మత్తు, ధూమ పానం శాపం అని హితవు పలికి బంజారా జాతికే కాదు యావత్తు ఇతర కులాలకు ఆదర్శపురుషుడయ్యారు. సేవాలాల్ మహారాజ్ ఆనాడు బంజారా జాతి పరువు ప్రతిష్టల గురించి ముందుగానే ఊహించి అహింస సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపారనీ వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ నాయకులు పసుపులేటి శివ, గుండాల రాజేష్ యాదవ్, విద్యార్థులు,లెక్చరర్లు తదితరులు పాల్గొన్నారు.

### పిల్లల్ని ఇంట్లో బడిలో తల్లి భాషలో మాట్లాడనివ్వాలి



మిర్యాలగూడ, మెట్రో న్యూస్ ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థులకు ఇంట్లో బడిలో తమ తల్లి భాషలో మాట్లాడే స్పందించే అవకాశం ఇవ్వాలని మరో గ్రంథాలయ ఉద్యమ నాయకులు కస్తూరి ప్రభాకర్ అన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా యుపిఎస్ గాంధీ పార్క్ లో హెడ్మాస్టర్ కురువ నాయక్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన మాతృభాషా దినోత్సవం సందర్భంగా ఎంఈఓ ధర్మానాయక్ అన్నారు మాతృభాషా దినోత్సవ సందర్భంగా పిల్లలు తమ తల్లి భాషల్లో మాట్లాడడం అవును అవమానకరం కాదని విధిగా బడిలో ఇంట్లో తల్లి భాషలోనే మాట్లాడాలన్నారు. బడులన్నీ ఇంగ్లీష్ మీడియంగా మారడం వల్ల విద్యార్థుల్లో మాతృభాష పట్ల అవగాహన సన్నగిల్లిందని టీచర్లు పిల్లల్లో తల్లి భాష పట్ల మమకారాన్ని పెంచడానికి ప్రతిరోజు గ్రంథాలయ పుస్తకాలు చదివించడం ప్రార్ధనలో చాలా విషయాల్లో చర్చించడం పద్యాలు పాటలు చెప్పించడం నిరంతరాయంగా చేయాలని ప్రభాకర్ కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తెలుగు భాషలోని అద్భుతమైన కథల పుస్తకాలను ఇతర బాల సాహిత్యాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాలఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### 10వ తరగతి వార్షిక పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు
### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



మెట్రో న్యూస్, సూర్యాపేట జిల్లా ప్రతినిధి: 10వ తరగతి వార్షిక పరీక్షలను సక్రమంగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్లు డిపార్ట్మెంటల్ అధికారులు సమగ్ర అవగాహన ఒరియంటేషన్ సమావేశం ను శనివారం నిర్వహించి అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. కలెక్టరేట్ సమీక్ష సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్లు డిపార్ట్మెంటల్ అధికారులు జిల్లాలో పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రశ్నాపత్రాల భద్రత, రవాణా, సీలింగ్ ఉఅన్‌సీలింగ్ విధానం, పరీక్షా కేంద్రాల్లో పర్యవేక్షణ, ఫ్లయింగ్ స్క్వాడ్ల సమన్వయం వంటి అంశాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. పరీక్షలు ఎటువంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలో మొత్తం 12403 మంది విద్యార్థులు, 69 పరీక్షా కేంద్రాలలో పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో తాగునీరు, విద్యుత్, శుచిమందిరాలు, ఫర్నిచర్, ఫస్ట్ ఎయిడ్ వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించబడుతున్నాయని తెలిపారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం స్క్రైబ్ సౌకర్యం, అవసరమైన చోట వీల్‌చైర్లు అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. పరీక్షలను నిబంధనల ప్రకారం, ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందు కు సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, అసిస్టెంట్ కమిషనర్ ప్రభుత్వ పరీక్ష విభాగం సీనయ్య,చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, వివిధ మండలాల విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 23న వలిగొండలో జరిగే క్షీరాభిషేక కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి జోగు అంజన్న



వలిగొండ మెట్రో న్యూస్: ఈనెల 23న వలిగొండ పట్టణ కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఆదేశం మేరకు జరిగే క్షీరాభిషేక కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు శీలం స్వామి పిలుపునిచ్చారు. శనివారం వలిగొండ పట్టణ కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం మేరకు సబ్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు శుక్రవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పాత్రికేయుల సమావేశంలో ప్రకటించడం పట్ల వారికి కృతజ్ఞతగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేసేందుకు మండల నలుమూలల నుండి ఉద్యమకారులంతా హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉద్యమకారులు చిలుగూరి సత్తిరెడ్డి,జిల్లా కార్యదర్శి కదిరేని స్వామి, బొడిగే సుదర్శన్, కళాకారుల విభాగం జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎదురుగట్ల యాదగిరి, కొండూరు సత్తయ్య, కన్నెకంటి శ్రీనివాసచారి, ఎదురుగట్ల లక్ష్మయ్య, ఎదురుగట్ల సందయ్య, ఎడవల్లి కిరణ్, దండ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## యాప్ ను ఎత్తివేయాలి.. రైతులకు సరిపడా యూరియా అందించాలి

- మున్సిపల్ ఎన్నికల్లో ధన బలం ప్రలోభాలతో గెలిచారు
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి



మిర్యాలగూడ, మెట్రో న్యూస్ యూరియా కొరత తీవ్రంగా ఉన్నదని, యూరియా దొరకక రైతులు ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో రంగారెడ్డి మాట్లాడుతూ పొలాలు పొట్టదశలో ఉన్నాయని ఈ సమయంలో వ్యవసాయానికి యూరియా ఎంతో అవసరం అన్నారు. యూరియా కోసం రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, చాలామంది అవగాహన లేని రైతులు యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేయలేని పరిస్థితులు ఉన్నారని ఆయన అన్నారు. యాప్ ద్వారా యూరియా కోసం సబ్మిట్ టచ్ చేయగానే యూరియా స్టాక్ లేనట్లు వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆయన వివరించారు. సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు యూరియా కొనుగోలు కోసం యాప్ ప్రక్రియను ప్రవేశపెట్టారో వెంటనే ఎత్తివేయాలన్నారు. రైతులకు కావలసినంత యూరియాను అందుబాటులో ఉంచాలని ఆయన కోరారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని వచ్చి రైతులకు యూరియా కొరత రాకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు.

మున్సిపల్ ఎన్నికల్లో ధన బలం ప్రలోభాలతో గెలిచారు

మున్సిపల్ ఎన్నికల్లో ప్రలోభాలతో ధన బలం తో గెలిచారని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. నైతిక విలువలు లేవని తప్పుడు పద్ధతులతో వ్యాపార దృక్పథంతో ఉన్న వారిని ప్రజలు గెలిపించారని ఆయన అన్నారు. ధన బలంతో గెలిచినవారు రాబోయే రోజులలోఅందుబాటులో ఉండరని వార్డులలో ఎలాంటి సమస్యలు పరిష్కరించారని ఆయన అన్నారు. ప్రజలకు ఇబ్బందులు తప్పవని అన్నారు. డబ్బు పెట్టి గెలిచినవారు స్వప్రయోజనాల కోసం ఆలోచిస్తారే తప్ప ప్రజల గురించి ఆలోచించారన్నారు. నిరంతరం అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేసే వారిని గెలిపించాలని, రాబోయే ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలలో సేవ చేసే వారికే అవకాశం ఇవ్వాలని రంగారెడ్డి కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సిపిఎం పట్టణ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, పాండు, సిపిఎం అనుబంధ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మాజీ పట్టణ కార్యదర్శి జగదీష్ చంద్ర, సిపిఎం వేములపల్లి మండల కార్యదర్శి శశిధర్ రెడ్డి, రామ్మూర్తి, తదితరులు ఉన్నారు.

## భూసేకరణ పనులు వేగవంతం చేయాలి



### వెబెక్స్ కాన్ఫరెన్స్ లో కలెక్టర్

మెట్రో న్యూస్, సూర్యాపేట జిల్లా ప్రతినిధి: సూర్యాపేట జిల్లాలో నిర్మించతలపెట్టిన వివిధ ప్రాజెక్టులకు కావలసిన భూ సేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శనివారం కలెక్టర్ సమావేశ మందిరంలో ఆర్డీవోలు, తహసిల్దార్లు, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, టీజీ ఐఐసి, రైల్వే శాఖ, పంచాయతీరాజ్ అధికారులతో భూ సేకరణ పనుల పై వేబెక్స్ కాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇరిగేషన్ ప్రాజెక్టులు, రైల్వే ప్రాజెక్టులు, ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ ప్రాజెక్టులు మరియు వివిధ అభివృద్ధి పనులకు అవసరమైన భూ సేకరణ మరియు పెండింగ్ లో ఉన్న భూసేకరణ పనులు త్వరితగతిన నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, సూర్యాపేట ఆర్డీవో వేణుమాధవ్, సూపర్డెంట్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లను సన్మానించిన బిజెపి నాయకులు



మెట్రో న్యూస్,(ఫిబ్రవరి 21)నేరేడుచర్ల: ఇటీవల జరిగిన నేరేడుచర్ల మున్సిపల్ ఎన్నికలలో కౌన్సిలర్లు గా గెలుపొంది మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లుగా గా బాధ్యతలు స్వీకరించిన కొణతం చిన్న వెంకటరెడ్డి,నూకల సందీప్ రెడ్డి లకు శనివారం నేరేడుచర్ల పట్టణ బిజెపి అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి, పట్టణ నాయకుల ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం లో పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలని తదుపరి అందరూ ప్రజల అభివృద్ధికై అవసరాలపై శ్రమించాలని ప్రజలను రాజకీయ పార్టీల పరంగా చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను అందించాలని అన్నారు. మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ లు కూడా రాజకీయాలకు అతీతంగా ప్రజలకు పథకాలు అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ఏమిరెడ్డి శంకర్ రెడ్డి,కాలం నాగయ్య,రాష్ట్ర నాయకులు బాల వెంకటేశ్వర్లు,జిల్లా కోశాధికారి తాళ్ల నరేందర్ రెడ్డి,జిల్లా నాయకులు సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి,సీనియర్ నాయకులు వురిమళ్ళ రామ్మూర్తి,ఆకుల జగతయ్య,బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,నందిపాటి హిందూజ, కొప్పు లక్ష్మీనారాయణ,ఆఫీస్ ఇన్చార్జి దేవిరెడ్డి నాగిరెడ్డి,కాలం శైలజ , పాల్గొన్నారు.

## మంత్రి వివేక్ అధికారులను, పోలీస్ యంత్రాంగాన్ని

# పార్టీ కార్యకర్తలుగా మార్చారు

### మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్




మెట్రో న్యూస్, క్యాతన్ పల్లి: ఫిబ్రవరి 21/2026.యుద్ధ వాతావరణంలో క్యాతన్ పల్లి మున్సిపాలిటీలో కౌన్సిలర్ల ప్రమాణస్వీకారం నిర్వహించం ఏమిటని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రశ్నించారు. శనివారం మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ శాసనసభ్యులు పుట్ట మధు, కోరుకంటి చందర్ తో కలిసి మాట్లాడారు. మంత్రి వివేక్ అధికారులను, పోలీసు యంత్రాంగాన్ని పార్టీ కార్యకర్తలుగా వాడుకున్నారని ఆరోపించారు. న్యాయబద్ధంగా ప్రజలు ఇచ్చిన తీర్పును అంగీకరించకుండా మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణలు దుష్ట సంస్కృతికి తెరలేపుతున్నారని మండిపడ్డారు. సిపిఐ కూటమితో కలిసి బిఆర్ఎస్ పార్టీ 14 సీట్లను కైవసం చేసుకున్నప్పటికీ, అధిక మెజారిటీ ఉన్న కూటమి పార్టీలకు న్యాబద్ధంగా చైర్మెన్ పదవి ఇవ్వాల్సింది పోయి, పోలీసులు, అధికార పార్టీ నాయకులకు తలొగ్గిన ఎన్నికల అధికారులు ప్రేక్షక పాత్ర వహించడం విడ్డూరంగా ఉందన్నారు. 16వ తేదీన జరగాల్సిన మున్సిపల్ చైర్మెన్ ఎన్నికను నాటకీయ పరిణామంగా వాయిదావేయడం, మరుసటి రోజుకూడా గెలిచిన కూటమి కౌన్సిలర్లను కార్యాలయానికి వెళ్లకుండా అడ్డుపడి, యుద్ధవాతావరణం సృష్టించి దాడికి పాల్పడడం దురదృష్టకరమన్నారు. కూటమి పార్టీలకు ప్రాతినిధ్యం వహించిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ జరుగుతున్న పరిస్థితులను నిరోదించడానికి ప్రయత్నించగా అక్రమ కేసులు బనాయించారని అన్నారు. దుర్మార్గ చర్యలకు పాల్పడి దొడ్డిదారిన చైర్మెన్ పదవిని చేజిక్కించుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడడం సరికాదని, ప్రజల తీర్పును గౌరవించకపోతే రానున్న రోజుల్లో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. గెలిచిన కౌన్సిలర్ల కుటుంబాలను కాంగ్రెస్ నాయకులు భయభ్రాంతులకు గురిచేయడం సరికాదన్నారు. 11వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ బొమ్మ భూమయ్య గౌడ్ ఇంట్లో లేని సమయంలో అతని భార్యను బెదిరింపులకు గురిచేసి, సింగరేణి స్థలాన్ని ఆక్రమించాడని హెచ్చరిక బోర్డు పెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి కౌన్సిలర్ల కుటుంబాలకు బిఆర్ఎస్ రాష్ట్ర అధినాయకత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో టిబిజికెఎస్ నాయకులు మిర్యాల రాజిరెడ్డి, కూటమి నాయకులు కలవేని శంకర్, రామడుగు లక్ష్మణ్, కంబగోని సుదర్శన్ గౌడ్ పాల్గొన్నారు.

# క్రమశిక్షణ,నిబద్ధతతో ప్రజల మన్నలను పొందేలా పని చేయాలి

**--నిత్య జీవనంలో వాకింగ్, వ్యాయామం భాగం చేసుకోవాలి**

**--అదనపు ఎస్పీ చంద్రయ్య**

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 21, (మెట్రో న్యూస్):రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయ అవరణలోని పరేడ్ మైదానంలో జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఆదేశాల మేరకు జిల్లా ఆర్మూడ్ రిజర్వ్,సివిల్,హోమ్ గార్డ్ సిబ్బందికి వీక్లీ పరేడ్ నిర్వహించారు. పరేడ్ లో భాగంగా సిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్స్ డ్రిల్, ఫుట్ డ్రిల్, లాఠీ డ్రిల్, ట్రాఫిక్ డ్రిల్ లను అదనపు ఎస్పీ చంద్రయ్య పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ప్రతిరోజు ఉదయాన్నే కనీసం ఒక అరగంట వ్యాయామం, నడక ఏదో ఒకటి చేయాలని, సాధ్యమైనంత వరకు బయట ఆహారం తినడం మానివేయాలన్నారు.రెగ్యులర్ గా హెల్త్ చెకప్ చేసుకోవాలని ఎస్పీ గారు తెలిపారు. వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి క్రమశిక్షణ,యూనిటీగా ఉండడం, ఫిజికల్ ఫిట్నెస్ కి ఉపయోగపడుతుందన్నారు.క్రమశిక్షణతో డ్యూటీలు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందేలాగా పనిచేస్తూ పోలీస్ శాఖకి, జిల్లాకి మంచి పేరు తెచ్చేలాగా పని చేయాలని అన్నారు. సిబ్బందికి ఏదైనా సమస్య వుంటే ఎప్పుడైనా తనను కలుసుకొని తమ సమస్యను తెలియజేసుకోవచ్చని అన్నారు.
ఈ పరేడ్ లో ఆర్ఐలు, సిఐలు కృష్ణ, మధుకర్,యాదగిరి, రమేష్,ఎస్ఐలు కిరణ్ కుమార్, సాయి కిరణ్, జునైద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడ మున్సిపల్ పాలకవర్గం పదవీ బాధ్యతలు

## -- నూతన పాలకవర్గంకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**-- నూతన పాలకవర్గంకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**శుభాకాంక్షలు**



వేములవాడ, ఫిబ్రవరి 21, (మెట్రో న్యూస్): కాంగ్రెస్ నాయకత్వంలో ఏర్పాటైన వేములవాడ మున్సిపల్నూతన పాలకవర్గం శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ గా పుల్కం రాజు, వైస్ చైర్మన్ గా నరాల శేఖర్ లు బాధ్యతలు స్వీకరించారు. కాంగ్రెస్ మున్సిపల్ కౌన్సిలర్లుగా ఇప్పపూల మమత, అన్నారం శ్రీనివాస్, తూము మధు, రామతీర్థపు కృష్ణవేణి,సంఘ హన్మవ్వ, గుడిసె సంతోష, తోట రాజు, కాస శ్రీనివాస్, సిరిగిరి సంగీత, మూడపల్లి నీలమ్మ, కొండ శేఖర్, కొక్కుల బాలకృష్ణయ్య బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నూతన పాలకవర్గంకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వేములవాడ మున్సిపల్ అభివృద్ధికి నూతన పాలకవర్గం కృషి చేయాలని సూచించారు.ఆయా వార్డులలో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించి, సమన్వయంతో సమస్యల పరిష్కారంకు కృషి చేయాలని తెలిపారు. అన్ని వార్డులకు సమ ప్రాధాన్యతనిస్తూ, సామరస్యమైన పాలన అందించాలని కోరారు. వేములవాడ మున్సిపల్ అభివృద్ధికి తన సహకారం ఎల్లవేళలా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుండి అభివృద్ధి పనులు వార్డుల్లో నెలకొన్న సమస్యల పరిష్కారంకు నిధులు సమకూర్చేందుకు అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరంమున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో మున్సిపల్ చైర్మన్ పదవి కట్టబెట్టిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కౌన్సిలర్లకు కృతజ్ఞతలు తెలిపారు. పురపాలక సంఘ అభివృదికి సాయి శక్తులా కృషి చేస్తానని అన్నారు.పాలకవర్గం అందరి సమన్వయంతోఅవినీతి రహిత, పారదర్శక పాలన అందిస్తామని, ప్రజలందరికీ మెరుగైన పాలన అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ అధికారులు కాంగ్రెస్ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో రక్తదానం చేసిన యువకుడు



మెట్ పల్లి, ఫిబ్రవరి 21 (మెట్రో న్యూస్) : అత్యవసర సమయంలో యువకుడు సంకూరి సాగర్ రక్తదానం చేసాడు. శనివారం మెట్ పల్లి పట్టణంలోని శ్రీ అన్నమయ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న లక్ష్మీ అను మహిళ కు అత్యవసర చికిత్స నిమిత్తం ఓ పాజిటివ్ రక్తం అవసరమని, పేషెంట్ కుటుంబ సభ్యులు, డోనర్ కోసం వెతుకుతూ రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్లిని సంప్రదించగా, మెట్పల్లి పట్టణంలోని లిమైత్రి టైలర్ నిర్వాహకులు, శాశ్వత రక్తదాత సంకూరి సాగర్ కు సమాచారం తెలపగా సాగర్ వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇచ్చారు. అత్యవసర సమయంలో ఫోన్ చేసిన వెంటనే 5 నిమిషాల వ్యవధిలో బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తదానం చేసిన సంకూరి సాగర్ (మైత్రి టైలర్)ని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, రక్తదాతల అనుసంధాన కర్త లిఉదయ్ కుమార్, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

### వేములవాడలో దారుణం..

**-- చిన్నారిపై ఇరిగేషన్ అధికారి అసభ్య ప్రవర్తన**

**-- పోలీసులకు అప్పగించిన స్థానికులు**

వేములవాడ, ఫిబ్రవరి 21, (మెట్రో న్యూస్):రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో సభ్య సమాజం తలదించుకునే ఘటన చోటుచేసుకుంది. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన చోట, ఒక ప్రభుత్వ అధికారే కామపిశాచిగా మారి చిన్నారి పట్ల అసభ్యంగా ప్రవర్తించిన సంఘటన ఆలస్యంగా వెలుగుచూసి స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. వేములవాడ పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోకి ప్రవేశించిన ఇరిగేషన్ శాఖకు చెందిన ఓ అధికారి, అక్కడి ఓ చిన్నారి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. దీనిని గమనించిన స్థానికులు సదరు నిందితుడిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆగ్రహించిన స్థానికులు అతనికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు.ఈ విషయం తెలుసుకున్న విద్యార్థిని తల్లిదండ్రులు, బంధువులు పాఠశాలకు చేరుకుని ఆందోళన చేపట్టారు. పాఠశాల ఆవరణలో ఇలాంటి ఘటన జరగడంపై ఉపాధ్యాయుల నిర్లక్ష్యాన్ని నిలదీశారు. ఈ క్రమంలో టీచర్లకు, పేరెంట్స్‌కు మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది. తమ పిల్లలకు రక్షణ కల్పించలేరా అంటూ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు.చిన్నారి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు వేములవాడ పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

## ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్ లో ఉమెన్ సేఫ్టీ వింగ్ సదస్సు...




బెల్లంపల్లి (మెట్రో న్యూస్ )పట్టణం లోని ఆక్స్ఫర్డ్ గ్రామర్ స్కూల్, లో ఉమెన్స్ సేఫ్టీవింగ్ (భరోసా) మంచిర్యాల ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాలబాలికలకు సమాజంలో బాలికల మరియు స్త్రీలపై జరిగే చెడు ప్రవర్తన పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది.దీనిపై స్త్రీలు బాలికలపై ఏమైనా చెడు ప్రవర్తన జరిగితే స్త్రీలు లేదా బాలికల తల్లిదండ్రులు ఉమెన్స్ సేఫ్టీవింగ్ (భరోసా) వారికి తెలిపితే, వారు చర్యలు తీసుకుంటారని అధికారులు తెలిపారు.దీనికి ఒక లాయరు ఒక ఏఎన్ఎం, ఒక ఎస్సై, కానిస్టేబుల్ భరోసా టీం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుష్పలత సపోర్ట్ పర్సన్ప్రమీల ఏఎన్ఎం,స్కూల్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు


### ఈ నెల 23వ తేదీ నుండి ప్రజావాణి కార్యక్రమం యధాతథం

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మెట్రో న్యూస్, మంచిర్యాల్:ఫిబ్రవరి 21/2026.2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నిలిపివేసిన ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 23వ తేదీ నుండి జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో యధాతథంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించాలని, తమ సమస్యలపై దరఖాస్తులు అందజేయవచ్చని తెలిపారు.

### నవాబ్‌పేట సర్పంచ్ పేరు మార్పు



R.N.I.No.TELMUL/2016/73158.
HSE No. 1051/2026-2028.
[Price: ₹. 5-00.
RIGHT TO INFORMATION

తెలంగాణ రాజ పత్రము
THE TELANGANA GAZETTE
PART-II EXTRAORDINARY
PUBLISHED BY AUTHORITY

No. 112 ] HYDERABAD, TUESDAY, FEBRUARY 10, 2026.

NOTIFICATIONS BY HEADS OF DEPARTMENTS, Etc.

—x—

PRIVATE ADVERTISEMENTS

NOTICE

No Legal Responsibility is accepted for the Publication of Private Advertisement regarding Change of Name/ Surname in the Telangana Gazette. Persons notifying the changes will remain solely responsible for the legal consequences, if any and also for any other misrepresentation etc. however, Government do not accept any responsibility for its contents and is not a party to such advertisements.

(By Order)
Commissioner of Printing, Stationery & Stores Purchase.

CHANGE OF NAMES

My Son, MUCCHA RUTHVIK REDDY, Age 15 Years, Student of Class X, shall henceforth be known as MUCCHA MADHUKAR REDDY.
Maheshwaram, 30-01-2026. MUCCHA CHANDRASHEKAR REDDY, Signature of Parent

My Daughter, MAREDI LAHARI PRIYA, Age 7 Years, Student of Class 2nd, shall henceforth be known as MAREDI LAXMIPRIYA.
Telkapally, 30-01-2026. MAREDI VENKATESH, Signature of Parent

My Son, VEPURI NANI, Age 11 Years, Student of Class V, shall henceforth be known as VEPURI NIKSHITH.
Urkonda, 30-01-2026. VEPURI LINGAM, Signature of Parent

My Daughter, KURVA SHIRISHA, Age 13 Years, Student of Class 9th, shall henceforth be known as KURVA SRILATHA.
Basheerabad, 30-01-2026. KURVA LAXMAPPA, Signature of Parent

My Son, SHOAIB, Age 14 Years, Student of Class IX, shall henceforth be known as MOHAMMED SHOAIB UDDIN.
Saroornagar, 30-01-2026. MOHAMMED YOUSUF, Signature of Parent

My Daughter, S JYOTHI, Age 12 Years, Student of Class 7th, shall henceforth be known as SOKKAMPET INDU.
Gandeed, 30-01-2026. L.T.I. of SOKKAMPET CHENNAIAH, Signature of Parent

చిగురుమామిడి: (మెట్రో న్యూస్ )కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల పరిధిలోని నవాబ్‌పేట గ్రామ సర్పంచ్ తన పేరును మార్చుకున్నారు. ఇప్పటి వరకు తన తండ్రి పేరుతో గూళ్ల రజిత (తండ్రి పేరు: చెరుకు రాజనర్సు) గా ఉన్న పేరును, ఇకపై ఆమె భర్త పేరు కలిసేలా గూళ్ల రజిత రాజు (భర్త పేరు: రాజు) గా మారుస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మార్పుకు సంబంధించి ఫిబ్రవరి 10, 2026న విడుదలైన తెలంగాణ రాష్ట్ర అధికారిక గెజిట్ నంబరు 112లో ప్రకటన ప్రచురితమైంది. ఈ మార్పు తక్షణమే అమలులోకి వస్తుందని, ఇకపై అన్ని రకాల ప్రభుత్వ, ప్రైవేటు రికార్డుల్లో, అధికారిక వ్యవహారాల్లో తన పేరును 'గూళ్ల రజిత రాజు'గానే పరిగణించాలని ఆమె ఒక ప్రకటనలో కోరారు.

### చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు

**మంచిర్యాల డిసిపి భాస్కర్**



మెట్రో న్యూస్, రామకృష్ణాపూర్: ఫిబ్రవరి 21/2026.చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని మంచిర్యాల డిసిపి భాస్కర్ హెచ్చరించారు. రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల క్యాతన్ పల్లి మున్సిపాలిటీకి సంబంధించిన చైర్మెన్, వైస్ చైర్మెన్ ఎన్నిక విషయంలో జరిగిన పరిణామాలను దృష్టిలో పెట్టుకొని సామాజిక మాధ్యమాలలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయకూడదని సూచించారు. రాజకీయ పార్టీలకు అనుకూలంగా పోలీస్ యంత్రాంగం పనిచేయదని చెప్పారు. రాజకీయ పరిణామాలలో పట్టణంలో ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవా లని స్థానిక ఎస్సై శ్రీధర్ కు సూచించారు. ఈ సమావేశంలో బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, మందమర్రి సిఐ పర్స రమేష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఆందోల్ మహిళల ఉపాధి కోసం పరిశ్రమలు ఏర్పాటుకు కృషి.

**ఆందోల్ విద్య, వైద్య రంగాల హబ్ గా గుర్తింపు .**
**ఆర్ఆర్ డి డిస్టలరీ ప్రారంభోత్సవం లో మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడి .**

మెట్రో న్యూస్ జోగిపేట్.. అందోల్ లోని నిరుద్యోగ మహిళలకు ఉపాధి కల్ప ననే లక్ష్యంగా ఇక్కడ పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శనివారం నాడుసంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం లోని పోసానిపేట్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ ఆర్ డి డిస్టలరీ ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులకు, మహిళలకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు ఆర్ ఆర్. డి డిస్టలరీ ని ఏర్పాటుచేసిన యాజమాన్యాన్ని అభినందించారు. పరిశ్రమలోని అన్ని విభాగాలను పరిశీలించారు . పరిసర ప్రాంతాలలో ఉన్న వారికి ఈ పరిశ్రమలో ఉపాధి కల్పించడాన్ని మంత్రి స్వాగతించారు. ఈ పరిశ్రమ మరింత విస్తరించి రానున్న రోజుల్లో మరో 500 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు దోహద పడాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆకాంక్షించారు. నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే కంపెనీలకు ప్రోత్సాహం అందించేందుకు కృషి చేస్తామన్నారు. అందోల్ నియోజకవర్గాన్ని ఎడ్యుకేషనల్ హెల్త్ హబ్ గా తీర్చిదిద్దామన్నారు. సింగూర్ ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గానికి 40,000 ఎకరాలకు సాగునందిస్తున్నామన్నారు. అలాగే మరో లక్ష ఎకరాలకు సాగును అందించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో





ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి పేర్ని నాని, ఎమ్మెల్సీ భాను ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, ఆర్ ఆర్ డి డిస్టలర్ ఎండి కొండల నిపుణ్ రెడ్డి, కంపెనీ డైరెక్టర్ త్రిష, మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ చిట్టిబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి, బండ అభిలాష్ రెడ్డి తీగల నర్సిరెడ్డి సుధాకర్ రెడ్డి,ఆందోల్ జోగిపేట మున్సిపల్ కౌన్సిలర్లు స్థానిక ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించిన నాయకులు




మెట్రోన్యూస్,రేగోడు:- మండల కేంద్రమైన రేగుడులోని కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్ లో శుక్రవారం ఫుడ్ పాయిజన్ జరిగిన విషయాన్ని తెలుసుకున్న రేగోడు మండల కేంద్రానికి చెందిన నాయకులు శనివారం కస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శించారు. ఇలాంటి సంఘటనలు జరగడం చాలా బాధాకరమన్నారు. దీనిపై ఉన్నత అధికారులు విచారణ జరిపి మరోసారి ఇలాంటివి జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల ఆరోగ్య దృష్య మాజీ పి ఎస్ ఎస్ చైర్మన్ శ్యామ్ రావు కులకర్ణి విద్యార్థుల ఆరోగ్య సమస్య గురించి తెలుసుకొని పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యార్థినిలకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేశారు. పిల్లలు, ఉపాధ్యాయులు ఆరోగ్యవంతమైన వాతావరణంలో ఉండేలా చూడాలని వారు కోరారు. ఏమైనా అవసరముంటే వారు అన్ని విధాల అండగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సర్పంచ్ కుమ్మరి నారాయణ,రామాగౌడ్, పెద్దిరప్ప సంగప్ప, వార్డ్ మెంబర్ దత్తు, మాజీ వార్డు మెంబర్ అంజా గౌడ్,ఎల్లారాజ్ గౌడ్ , గ్రామ నాయకులు బోయి సతీష్, చాంద్ పాషా, సాగర్ రెడ్డి, నాగదర రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీఎస్ పాఠశాలకు సౌండ్ బాక్స్ ల అందజేత

మెట్రోన్యూస్,రేగోడు:- మండల పరిధి లోని కొత్వాల్ పల్లి ప్రాథమిక పాఠశాలకు కొత్వాల్ పల్లి మాజీ ఎంపీటీసీ నాగిరెడ్డి సుమారు పదివేల విలువచేసే సౌండ్ బాక్స్ ను పాఠశాలకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలకు సంబంధించిన మౌలిక వసతులను కల్పించడంలో నా వంతు సహకారం ఉంటుందన్నారు.
పాఠశాలకు సంబంధించిన ప్రహరీ గోడ,గేటు నిర్మాణానికి పెద్దలతో మాట్లాడి ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. పాఠశాల అభివృద్ధిలో తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి,గ్రామ సర్పంచ్ సంగమ్మ, జయరావు, ఉప సర్పంచ్ నారాయణ, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కిష్టయ్య,ఉపాధ్యాయులు అంజిబాబు, మోహన్, వెంకటేశం, గ్రామ పెద్దలు సత్యనారాయణ, అంబయ్య లు పాల్గొన్నారు.

## భూముల రీసర్వేతో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం

**-అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ ఆర్ డి మాధురి**





మెట్రో న్యూస్ రాయికోడ్:భూముల రీసర్వేతో రైతులకు భూవివాదాల శాశ్వత పరిష్కారం లభిస్తుందని సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ)ఆర్ డి మాధురి అన్నారు.మండలంలోని ముస్తాఫపూర్ గ్రామంలో శనివారం సర్పంచ్ నవనీత విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో భూ భారతి-భూ రీ సర్వే గ్రామ సభను ఏర్పాటు చేసి రైతులకు,ప్రజలకు అవగాహన కల్పించారు.సంగారెడ్డి జిల్లా,రాయికోడ్ మండలం ముస్తఫాపూర్ గ్రామంలో గ్రామసభ ద్వారా జిల్లా జాయింట్ కలెక్టర్(రెవెన్యూ) మాధురి,జహీరాబాద్ ఆర్డీఓ డి.దేవుజా,రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి ఇనేష్, డిప్యూటి తహశీల్దార్ పి.నరేష్,మాజీ యంపిటిసి మహంకాళిలు మాట్లాడుతూ మండల రెవెన్యూ అధికారుల సమక్షంలో గ్రామంలోని భూములను రీసర్వే నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.గ్రామంలోని పట్టాదారులందరు ఈ భూ భారతి-భూ రీ సర్వేలో హాజరై తమ భూములను రీసర్వే చేయించుకోవాలని,రీసర్వే చేయడం ద్వారానిర్దిష్ట భూభాగాల సరిహద్దులు నవీకరించడం జరుగుతుందని,దీని ద్వారా తప్పులను సరిచేయడం భూ వివాదాలు పరిష్కరించడం,పాత రికార్డుల్లో తప్పొప్పులను సరిచేస్తూ భూమిని మ్యాప్ చేస్తూ ఖచ్చితమైన రికార్డులను నిర్ధారించడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో రైతులు,ప్రజలు పాల్గొన్నారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టీస్ కమిషన్ మండల అధ్యక్షుడిగా దొండే ప్రకాష్

మెట్రో న్యూస్ రాయికోడ్:నారాయణ్ ఖేడ్ ప్రాంతీయ కార్యాలయంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టీస్ కమిషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మహతాబ్ రాయ్,ఇండియా ఇన్చార్జి,బి.సర్వేందర్ ఆదేశానుసారంగా గురువారం రోజున నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టీస్ కమిషన్ డివిజన్ అధ్యక్షులు నర్సింలు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రహీమ్ సమావేశం నిర్వహించి నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ రాయికోడ్ మండల అధ్యక్షుడిగా దొండే ప్రకాష్ ను నియమిస్తున్నట్లు నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టీస్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ రహీం తెలిపారు.ఈసందర్భంగా వారు మట్లాడుతూ దొండే ప్రకాష్ గతంలో పలు సంఘాలలో పనిచేస్తూ ప్రజా సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందించి పరిష్కరించుటకు తన వంతు కృషి చేయడం జరిగిందని,అందుకోసం సమాజ సేవకు మరింత కృషి చేసేందుకు,మానవ హక్కుల పరిరక్షణ,అవినీతి నిర్మూలన కొరకు మండలంలో పూర్తి స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి మెంబర్ షిప్ పెంచడానికి రాయికోడ్ మండల అధ్యక్షుడిగా దొండే ప్రకాష్ ను నియమించడం జరిగిందని తెలిపారు.ఈసందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ తనపై నమ్మకముతో అప్పజెప్పిన భాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని,నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ రహీమ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ గౌస్ చిస్తి,జిల్లా ప్రధాన కార్యదర్శి మైనో దిన్ ఖురేషి, డివిజన్ అధ్యక్షుడు ఎస్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## పటాన్చెరు సర్కిల్ సహకారంతో మెల్లచెరువు వద్ద సరస్సు శుభ్రత కార్యక్రమం నిర్వహించిన తెల్లాపూర్ నైబర్ హుడ్ అసోసియేషన్





(మెట్రో న్యూస్)రామచంద్రపురం:సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పటాన్చెరు సర్కిల్ సహకారంతో తెల్లాపూర్ నైబర్ హుడ్ అసోసియేషన్ (తేన) ఆధ్వర్యంలో ఈ రోజు మెల్లచెరువు వద్ద సరస్సు శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. 10 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వయస్సు గల సుమారు 50 మంది స్థానిక నివాసితులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అన్ని వయస్సుల వారు పాల్గొనడం ద్వారా పర్యావరణ పరిరక్షణ మరియు స్థిరమైన అభివృద్ధి పట్ల మన సమాజం ఉన్న నిబద్ధత స్పష్టమైతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వడ్డే నర్సింహులు, బిజెపి నాయకులు రాజేందర్ రెడ్డి, తేన అధ్యక్షులు రమణ ఈశ్వరగారి,తేన కార్యవర్గ సభ్యులు దీప్తి రెడ్డి,రవి కిరణ్, రామ్ కుమార్,నరేందర్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అన్ని నివాసితులకు ఎవహీూ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతోంది. అలాగే, ఈ శుభ్రత కార్యక్రమం విజయవంతం కావడానికి సహకారం అందించిన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పటాంచెరు సర్కిల్ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తోంది. శుభ్రత కార్యక్రమం సందర్భంగా సరస్సులో కాలుష్యం తీవ్రంగా పెరుగుతున్నట్లు గమనించబడింది. ముఖ్యంగా కాలువ నీరు సరస్సులోకి చేరడం మరియు ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోవడం ఆందోళనకర విషయం. ఈ పరిస్థితి అత్యవసర చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని సూచిస్తోంది. మెల్లచెరువును మరింతగా క్షీణించకుండా కాపాడేందుకు సంబంధిత అధికారులు తక్షణ మరియు స్థిరమైన చర్యలు చేపట్టాలని ఎవహీూ వినమ్రంగా విజ్ఞప్తి చేస్తోంది. సమయానికి చర్యలు తీసుకోకపోతే, ఈ సరస్సు తిరిగి పునరుద్ధరించలేని స్థితికి చేరుకునే ప్రమాదం ఉంది. నిర్లక్ష్యం కొనసాగితే, మెల్లచెరువు భవిష్యత్తులో తెల్లాపూర్ చరిత్రలో మాత్రమే మిగిలిపోవచ్చు. మన సహజ వనరులను సంరక్షించేందుకు మరియు పునరుద్ధరించేందుకు తేన ఎల్లప్పుడూ అధికారులతో మరియు నివాసితులతో కలిసి పనిచేయడానికి కట్టుబడి ఉంటుందని తెలిపారు.

## జాతీయ స్థాయి ప్రదర్శనకు నాలుగు ప్రాజెక్టులు ఎంపిక

**- అభినందించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెట్రో న్యూస్ మెదక్ ప్రతినిధి . జాతీయస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు మెదక్ జిల్లా నుండి నాలుగు ప్రాజెక్టులు ఎంపిక కావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం అన్నారు జనవరి 7 నుండి 9 వరకు మూడు రోజులపాటు కామారెడ్డి విద్యానికేతన్ పాఠశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో జిల్లా విద్యార్థులు ప్రతిభను చాటారు. సీనియర్ విభాగంలో పాల్గొన్న నాలుగు ప్రాజెక్టులను జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు రాష్ట్రం నుండి జాతీయస్థాయికి 21 ప్రాజెక్టులు ఎంపిక చేయగా అత్యధికంగా మెదక్ జిల్లా నుండి నాలుగు ప్రాజెక్టులు ఎంపిక , ఎంపికైన విద్యార్థులను గైడ్ టీచర్ లను కలెక్టర్ రాహుల్ రాజ్ మరియు అదనపు కలెక్టర్ నగేష్ గార్లు అభినందించారు
ఎంపికైన ప్రాజెక్టుల వివరాలు



1. బి.మహతి గీతా హైస్కూల్ తూప్రాన్ వ్యర్థాల నిర్వహణ మరియు ప్లాస్టిక్ లకు ప్రత్యామ్నాయం అనే అంశం 2. అక్షయ్ సిద్ధార్థ రూరల్ హై స్కూల్ మాచవరం ఎమర్జింగ్ టెక్నాలజీ అనే అంశం
3. గణేష్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చికోడ్ లింగాయపల్లి నీటి సంరక్షణ మరియు నిర్వహణ అంశం 4. ఆఫీ ఫా సరస్వతీ కాన్వెంట్ హై స్కూల్ మెదక్ వినోద భరిత గణితం . జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొనే విద్యార్థులు ఇదే స్ఫూర్తి తో జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో రాణించి జిల్లాకు పేరు తేవాలని ఆకాంక్షించారు వీరితో పాటు సౌత్ ఇండియా సైన్స్ ఎగ్జిబిషన్ లో టీచర్ విభాగంలో ప్రథమ స్థానం పొందిన గ్లానూ కొడుపాక ఉపాధ్యాయుడు వెంకట రమణ ను కూడా అభినందించారు ఈకార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి,సూూ నవీన్ మరియు గైడ్ టీచర్ లు పాల్గొన్నారు

## డిప్యూటీ తాసిల్దార్ ని కలిసిన నూతన కౌన్సిలర్





మెట్రో న్యూస్ /జిన్నారం : డిప్యూటీ తాసిల్దార్ ను గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని లక్ష్మీపతి గూడెం వావిలాల కౌన్సిలర్లు కుమ్మరి కృష్ణ, పోతారం సతీష్, ఎర్రోళ్ల అశోక్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. తమ వార్డుల్లోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిప్యూటీ తాసిల్దార్ ను కోరారు. కార్యక్రమంలో వావిలాల మాజీ సర్పంచ్ రవీందర్ జోగు అశోక్ పాల్గొన్నారు.
శంభీపూర్ రాజు కలిసిన జిన్నారం మున్సిపాలిటీ 5 వ వార్డు కౌన్సిలర్ శిల్పా నాగరాజు యాదవ్
జిన్నారం మున్సిపాలిటి 5 వ వార్డు కౌన్సిలర్ ఎల్లన్నగారి శిల్పా నాగరాజు యాదవ్ తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సభ్యులు శెంభీపూర్ రాజును వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ ఆకినబోయిన నాగరాజు యాదవ్,ఎల్లన్నగారి రాములు యాదవ్,యాదగిరి యాదవ్, బాస్కర్ యాదవ్,హన్మంత్ యాదవ్శివ యాదవ్ లు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ మహరాజ్ బోధనలు స్ఫూర్తిదాయకం





**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**పటాన్ చెరు లో ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు..**
**భారీ ర్యాలీ..**

మెట్రో న్యూస్ /పటాన్చెరు రూరల్పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని గిరిపుత్రులు, గిరిజనుల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నామని.. బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు మండలం భానూరు పరిధిలోని బిడిఎల్ లో సంత్ సేవాలాల్ మహారాజ్ దేవాలయం నిర్మాణానికి పదిహేను లక్షల రూపాయల సొంత నిధులు అందించనున్నట్లు ఆయన ప్రకటించారు.. పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో శనివారం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి ఉత్సవాలను అధికారికంగా ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానం నుండి జిఎంఆర్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే జిఎంఆర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందని అన్నారు. సామాజిక ఆర్థిక రాజకీయ ప్రభుత్వ ఉద్యోగ రంగాల్లో గిరిజనులకు పెద్ద పీట వేయడం జరిగిందని తెలిపారు. గిరిజన విద్యార్థుల ఉన్నత విద్యాభ్యాసం కోసం ప్రత్యేకంగా ఉపకార వేతనాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రతి రంగంలోనూ గిరిజన బిడ్డలు ఉన్నత స్థాయిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించడం గర్వకారణమని అన్నారు.
ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, బంజారా సంక్షేమ సంఘం, బంజారా ఉద్యోగ సంఘం ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ విన్నపాన్ని మన్నించిన సిసిఐ

## - వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావువెల్లడి



**హైదరాబాద్, మెట్రోన్యూస్ :** రాష్ట్రంలో ఫిబ్రవరి నెలాఖరు వరకు కొనసాగనున్న పత్తి కొనుగోళ్లు కొనసాగుతాయని, ఈ అవకాశాన్ని పత్తిరైతులు వినియోగించుకోవాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. తమ అభ్యర్థన మేరకు పత్తి కొనుగోళ్లను ఫిబ్రవరి నెలాఖరు వరకు సీసీఐ పొడిగించిందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో పత్తి కొనుగోళ్ల గడువును పొడిగించాలని ఇప్పటికే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లను కోరినట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. పొడిగించిన గడువును వినియోగించుకొని పత్తిని అమ్ముకోవాలని పత్తి రైతులను మంత్రి తుమ్మల కోరారు.రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు, రాష్ట్రంలోని పత్తి రైతులకు ఇబ్బంది కలగకుండా, ఫిబ్రవరి నెలాఖరు వరకు పత్తి కొనుగోళ్లను కొనసాగించాలని సీసీఐ అంగీకరించినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలియజేశారు. రైతుల ప్రయోజనాలను ప్రాధాన్యంగా తీసుకొని కొనుగోళ్ల గడువును పొడిగించాలని కేంద్ర ప్రభుత్వం మరియు సీసీఐ దృష్టికి తీసుకెళ్లగా, వారు సానుకూలంగా స్పందించారని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఈ సీజన్‌లో పత్తి సాగు ఆలస్యంగా ప్రారంభమవడంతో దిగుబడులు కూడా ఆలస్యంగా మార్కెట్‌కు వస్తున్నాయి. ఈ వాస్తవ పరిస్థితిని కేంద్రానికి వివరిస్తూ కొనుగోళ్ల గడువును పొడిగించాలని మంత్రి గారు కోరారు. అలాగే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తో రాష్ట్ర పరిస్థితిని వివరించి, రైతులకు నష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఈ సంవత్సరం 45.32 లక్షల ఎకరాలలో పత్తిని సాగు చేయగా, 28.29 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి ఉత్పత్తి అవుతుందని అంచనా వేయడం జరిగింది. దీంతో ఈ యాప్ ద్వారా రైతులు క్యూలలో నిలబడే అవకాశం లేకుండా, సమయపాలన పాటిస్తూ, రైతులకు దగ్గరలోని పత్తి కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించుకునే అవకాశం కలగడంతో పాటు, పత్తి కొనుగోళ్లను రెగ్యులేట్ చేస్తూ, పారదర్శకంగా కొనుగోళ్లను చేపట్టే వెసులుబాటు కలిగిందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో రైతులకు సమయానికి ఎరువుల పంపిణీకి తమ సర్కారు మొబైల్ యూరియా బుకింగ్ యాప్ ని తీసుకొచ్చిందన్నారు. తద్వారా యూరియా బ్లాక్ మార్కెటింగ్ అరికట్టడంతో పాటు అధిక నిల్వలను నియంత్రిస్తూ పారదర్శక పంపిణీ వ్యవస్థ అమల్లోకి వచ్చిందన్నారు. పంట పూర్తిగా మార్కెట్‌కు రాకముందే సీసీఐ వారు పత్తి కొనుగోళ్లు నిలిపివేస్తారనే సమాచారంతో రైతుల్లో ఆందోళన నెలకొందని, నాణ్యమైన పత్తిని ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తుందనే భయం రైతుల్లో ఉన్న నేపథ్యంలో, మరో 30 రోజులు కొనుగోలు కేంద్రాలను కొనసాగించాలని మంత్రి తుమ్మల సీసీఐను ప్రత్యేకంగా కోరారు. రాష్ట్రంలోని ప్రతి పత్తి రైతు తన పంటను పూర్తిగా విక్రయించే వరకు కొనుగోలు కేంద్రాలను తెరిచి ఉంచాలని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు సీసీఐ సీఎండీ శ్రీ లలిత్ కుమార్ గుప్తా మరియు కేంద్ర వ్యవసాయశాఖ సంయుక్త కార్యదర్శి సంజయ్ కుమార్‌లకు మంత్రి ఆదేశాలతో వ్యవసాయశాఖ సెక్రటరీ లేఖ రాశారు. ఫిబ్రవరి నెలాఖరు వరకు కొనుగోళ్ల గడువు పొడిగించడంతో రైతులకు ఉపశమనం లభించిందని మంత్రి తెలిపారు. పొడిగించిన గడువును సద్వినియోగం చేసుకొని రైతులు సమీపంలోని సీసీఐ కొనుగోలు కేంద్రాలకు పత్తిని తీసుకువచ్చి మద్దతు ధరకు విక్రయించుకోవాలని మంత్రి కోరారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉందనిఆయనస్పష్టం చేశారు.

# గ్రామీణ అభివృద్ధి,పారదర్శక పరిపాలన కొరకే శిక్షణ

## - ముగిసిన పంచాయతీ వార్డు సభ్యుల శిక్షణ



**మెట్రోన్యూస్,ఇబ్రహీంపట్నం:** గత ఐదు రోజులగా ఇబ్రహీం పట్నం మండల పరిషత్ కార్యాలయంలో కొనసాగిన గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా శిక్షణ పొందిన వార్డు సభ్యులకు ఎంపీడీవో బాల శంకర్ చేతుల మీదుగా శిక్షణ సర్టిఫికెట్లు అందించారు. అనంతరం ఎంపీడీవో బాలశంకర్ మాట్లాడుతూ.. గ్రామీణ అభివృద్ధి పారదర్శక పరిపాలన, పంచాయతీ రాజ్ వ్యవస్థలో వార్డు సభ్యుల పాత్రపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసిందని అయన తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందించడం, నిధుల వినియోగం, ప్రజా సమస్యల పరిష్కారం, పారిశుద్ధ్య చర్యలు సంక్షేమ పథకాల అమలు అంశాలపై సభ్యులకు వివరించినట్లు పేర్కొన్నారు. ప్రజలతో సమన్వయం పెంపొందించుకుని పారదర్శకంగా పని చేయాలని సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయితీ అధికారి కిరణ్, సూపర్వైజర్ జంగయ్య, శిక్షణ అధికారులు రాజ్ కుమార్, సంపత్, పటాన్, వివిధ అధికారులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సోమవారం నుండి యధావిధిగా జిల్లా ప్రజావాణి : జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



**మెట్రోన్యూస్,ఇబ్రహీంపట్నం:** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 23వ తేదీ (సోమవారం) నుండి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ సి.నారాయణ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండడం వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.

# అక్రమ నిర్మాణాల వల్ల ప్రభుత్వానికి లక్షల నష్టం




**కీసర, ఫిబ్రవరి 21 (మెట్రో న్యూస్):** నాగారం డివిజన్‌లో అడ్డగోలుగా కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు ప్రభుత్వానికి లక్షలాది రూపాయల ఆదాయ నష్టాన్ని కలిగిస్తున్నాయి. రెండు వేర్వేరు ప్లాట్లకు రెండు అనుమతులు తీసుకుని, సెట్‌బ్యాక్‌లు పాటించకుండా ఒకే భారీ కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టడం తీవ్ర విమర్శలకు దారితీసింది. సెల్లార్‌తో కూడిన ఈ నిర్మాణానికి అనుమతుల ప్రకారం చేపడుతున్న పనులకు ఎక్కడా పొంతన లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం కొనసాగుతుండగా టౌన్ ప్లానింగ్ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫిర్యాదులు చేసినప్పటికీ చర్యలు తీసుకోకపోవడంతో ప్రభుత్వానికి రావాల్సిన అభివృద్ధి ఛార్జీలు, పెనాల్టీలు కోల్పోతున్నాయని ప్రజలు అంటున్నారు. కార్పొరేషన్‌గా మారినప్పటికీ క్షేత్రస్థాయిలో నియంత్రణలో మార్పు కనిపించకపోవడం ఆందోళన కలిగిస్తోంది. పేదలు ఇళ్లు కట్టుకుంటే కఠినంగా వ్యవహరించే అధికారులు, భారీ కమర్షియల్ నిర్మాణాల విషయంలో మౌనంగా ఉండటం అనుమానాలకు తావిస్తోంది. అక్రమ నిర్మాణాల వల్ల రహదారులపై రద్దీ పెరగడం, డ్రైనేజ్ మరియు పార్కింగ్ సమస్యలు తీవ్రతరం కావడం వంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అక్రమ నిర్మాణాలను ఆదిలోనే అడ్డుకోకపోతే భవిష్యత్తులో మరిన్ని నష్టాలు వాటిల్లే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# 23 నుండి 'ప్రజావాణి' కార్యక్రమం యధాతథం

## - వికారాబాద్ కలెక్టర్ ప్రతిక్ జైన్



**మెట్రో న్యూస్, వికారాబాద్ :** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తాత్కాలికంగా నిలిపివేసిన 'ప్రజావాణి' కార్యక్రమాన్ని ఈ నెల 23వ తేదీ సోమవారం నుండి యధాతథంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ ఒక ప్రకటనలో వెల్లడించారు.జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలి పారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి, తమ సమస్యలపై సంబంధిత దరఖాస్తులనుసమర్పించవచ్చని సూచించారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**చేవెళ్ల (మెట్రో న్యూస్):** చేవెళ్ల పట్టణ కేందములో ని సబ్ స్టేషన్ లో మరమ్మతుల కారణంగా నేడు 22వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని చేవెళ్ల విద్యుత్ ఏఈ రాజేందర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ని ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ పాఠశాలలో లైన్ షిఫ్టింగ్ ఉన్నందున చేవెళ్ల టౌన్ లో విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు. ప్రజలు విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు...

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి



**చేవెళ్ల (మెట్రో న్యూస్):** విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పోషకాహారం అందించాలని గ్రామ సర్పంచ్ గుట్ట రామస్వామి, అన్నారు. శనివారం చేవెళ్ల మండలం అంతారం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలలో శనివారం పేరెంట్స్ మీటింగ్ ప్రధానోపాధ్యాయులు రామారావు అధ్యక్షతన నిర్వహించారు.విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం,పాఠశాలల అభివృద్ధి,తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంపొందించడం ప్రధాన లక్ష్యంగా ఈ సమావేశం ఏర్పాటుచేసారు.

ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ జుట్టు రామస్వామి, ఉపసర్పంచ్ వెంకటేష్ బాబు ముఖ్య అతిథులుగా హాజరై సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జుట్టు రామస్వామి మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తు వారి చదువులపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల చదువులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పాఠశాలలతో నిరంతరం సంబంధాలు కొనసాగించాలని సూచించారు. ఉపసర్పంచ్ వెంకటేష్ బాబు మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధికి విద్యే ప్రధాన ఆధారం అని ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ప్రోత్సహించారు.ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల హాజరు శాతం, ఇటీవల నిర్వహించిన పరీక్షల ఫలితాలు,బోధన విధానాలు మరియు పాఠశాలలో అమలవుతున్న పథకాల గురించి వివరించారు. విద్యార్థుల ప్రగతి నివేదికలను తల్లిదండ్రులకు అందజేసి, వారి అభిప్రాయాలను స్వీకరించారు.విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, అవసరమైన సదుపాయాల గురుంచి చర్చించారు .అదేవిధంగా పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ పరిశీలించారు.ఆహార నాణ్యత, మెనూ అమలు వంటి అంశాలను తనిఖీ చేసి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజనం రుచి, నాణ్యతపై విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఈటల రాజేందర్‌ని హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు



**అల్వాల్, మెట్రోన్యూస్:** కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణా రెడ్డి ఇంటిమీద దాడి నేపథ్యంలో ఆయన్ను పరామర్శిం చేందుకు కామారెడ్డి బయలుదేరిన ఈటల రాజేందర్ ను అడ్డుకున్న పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ప్రభుత్వ వైఖరిని, పోలీసుల తీరును తీవ్రంగా ఖండించిన ఈటల రాజేందర్, గుండాయిజం చేస్తూ ప్రజాస్వామ్య విలువలను ఖూనీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీకితగినగుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చింతల మాణిక్ రెడ్డి, పిట్ల నాగేష్, సూర్య, తిరుపతి, జగన్, లక్ష్మణ్, గోవర్ధన్ రెడ్డి, మైపాల్ రెడ్డి, శంకర్ రెడ్డి లు పాల్గొన్నారు.

# ధర్మపురిలో రాష్ట్రస్థాయి కుంగ్-ఫూ కరాటే పోటీలు

## - పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి మెట్రోన్యూస్:** గామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు క్రీడా పోటీలు కీలక పాత్ర పోషిస్తాయని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. డ్రాగన్ స్వార్డ్ కుంగ్ ఫూ అకాడమీ ఆధ్వర్యంలో మార్చి 8వ తేదీ నుంచి ధర్మపురి పట్టణంలోని అమ్మ గార్డెన్స్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కుంగ్-ఫూ & కరాటే పోటీల పోస్టర్‌ను మంత్రి ధర్మపురిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి వచ్చి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలనేది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఒలింపిక్స్‌లో బంగారు పతకాలు సాధించేలా తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందన్నారు. ధర్మపురిలో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.టోర్నమెంట్ నిర్వాహకుడు కస్తూరి ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి 700 మందికి పైగా క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ భాదినేని రాజేందర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రెవెన్యూధికారుల అండదండలతో లకాస బిల్డర్స్ అక్రమ మట్టి దందా?

## - స్థానికులు ఆగ్రహం...






**మెట్రోన్యూస్,ఇబ్రహీంపట్నం:** ఆదిభట్ల సర్కిల్ పరిధిలో ఔటర్ రింగ్ రోడ్డు ఆనుకొని లకాస విల్లా ప్రాజెక్టులో సర్వేనెంబర్.297లో నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇక్కడి నుండి 300 సర్వే నెంబర్ లోకి గత కొన్ని రోజులుగా మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. దీనిపై ప్రభుత్వ అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేయగా మైనింగ్ ఆర్ఐ జ్యోతి చరవాణి తో సంప్రదించగా ఆమెమాట్లాడుతూ... మైనింగ్ డిపార్టుమెంటునుండిఎలాంటిఅనుమతులు తీసుకోలేదు అని తెలిపారు. రెవిన్యూ అధికారులకు సమాచారం అందించిన మట్టి తరలి స్తున్న సమాచారంఅందించినపట్టిపట్టనట్లువ్యవహరించడం,ఎటు వంటి చర్యలు తీసుకోక పోవడం అశ్చర్యనికి గురి చేసే విషయం.అధి కారులే మద్దతు తెలిపితే ఇక పరిస్థితి ఏంటని స్థానికులు ఆగ్రహం వ్యక్తం జేస్తున్నారు.ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ ఆదా యా నికి గండి కొడుతూ మట్టిని తరలిస్తున్న లాకసా విల్లాస్ ప్రాజెక్టు పైచట్ట రీత్యావెంటనేచర్యలుతీసుకోవాలిఅనిస్థానికప్రజలు ఆరోపిస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం



**చేవెళ్ల మెట్రోన్యూస్:** కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సంక్షేమం అభివృద్ధి సాధ్యమవుతుందని చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జి పామేన భీమ్ బారత్ అన్నారు. శనివారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల పరిధిలోని రుద్రారం గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి గారెల ప్రవీణ్ కుమార్ ముదిరాజ్, అతని అనుచరులతో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ప్రామేన భీమ్ భరత్ ఆధ్వర్యంలో చేరారు. అనంతరం వారిని పార్టీలోకి ఆహ్వానించి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమవుతుందని, అన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోతుగల్ గ్రామ సర్పంచ్ పామిన నర్సింలు, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలతో మమేకమవ్వండి

## జనసేన సభ్యత్వ నమోదుపై మంత్రి నాదెండ్ల మనోహర్



**విజయవాడ (మెట్రో న్యూస్):**' జనసేన పార్టీ సభ్యత్వ నమోదు పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఉన్నత ఆలోచనలు, మహోన్నత ఆశయాలతో నిండిన యజ్ఞం. పార్టీ సిద్ధాంతాలు, భావజాలం నమ్మిన ప్రతి ఒక్క జన సైనికుడు, వీర మహిళ సభ్యత్వ నమోదును మనసు నిండా భావోద్వేగంతో చేస్తారు. మనమంతా బాధ్యతగా ముందుకు తీసుకెళ్లాల'ని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. సభ్యత్వ నమోదును అత్యంత పకడ్బందీగా నిర్వహించాలన్నారు. భవిష్యత్తులో పార్టీ కార్యక్రమాల నిర్వహణ కోసం, వచ్చే స్థానిక సంస్థల్లో పార్టీకి బలాన్ని సమీకరించేలా ఈ బాధ్యతను నిర్వర్తించాలన్నారు. ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం సమన్వయం కోసం పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమన్వయకర్తలను పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నియమించారని తెలిపారు. జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈ నెల 26 నుంచి ప్రారంభం కానున్న సందర్భంగా కార్యక్రమాన్ని ఎలా ముందుకు తీసుకెళ్లాలనే సమన్వయకర్తలతో శనివారం మధ్యాహ్నం మనోహర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయి నాయకత్వాన్ని బలోపేతం చేస్తూ, స్థానికంగా దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించేలా చొరవ తీసుకుంటే బాగుంటుంది. దీనివల్ల పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. ఈ వారాంతంతో లెక్క పెడితే మరో మూడు వారాంతాలు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం కిందకు వస్తాయి. ప్రతి వారం కూడా నాయకులు సమావేశాలను ఏర్పాటు చేసుకొని, ఎన్ని సభ్యత్వాలు పూర్తి అయ్యాయి..? ఇంకా ఎంత మేర చేయవచ్చు అనే విషయాలను చర్చించుకోవాలి. సమీక్షించుకోవాలని చెప్పారు. క్షేత్రస్థాయికి వెళ్లి పార్టీ సభ్యత్వాన్ని నమోదు చేయించడం రాజకీయ కార్యక్రమంగా భావించాలి అని మంత్రి నాదెండ్ల తెలిపారు.

# జనసేన సభ్యత్వ నమోదుకు ఇంచార్జీల నియామకం



**విజయవాడ (మెట్రో న్యూస్):** ఏపీలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరగనుంది. పార్టీ సీనియర్లు కూడా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాలు పంచుకుంటారు. సభ్యత్వం స్వీకరించే ఉద్యమిలను చేర్చే సాధక్‌లను ప్రతి నియోజకవర్గం నుంచి 75 మంది నుంచి 100 మంది వరకు ఎంపిక చేయనున్నారు. జనసేన పార్టీ సభ్యత్వ నమోదు ఏటా భారీగా పెరుగుతూ వెళ్తోంది. ఈ ఏడాది మొదటిసారి ప్రభుత్వంలో మిత్రపక్షంగా ఉండి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేస్తున్నారు. చివరిసారి 12.6 లక్షల మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. ఈసారి రెట్టింపు కంటే అధికంగా పార్టీకి కొత్త సభ్యులను చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. 25 పార్లమెంటు నియోజకవర్గాల వారీగా పార్టీ సభ్యత్వ నమోదు సమన్వయకర్తలను నియమించారు. శ్రీకాకుళం: కొరికాన రవి కుమార్, విజయనగరం: లోకం నాగ మాధవి, విశాఖపట్నం: సిహెచ్. వంశీకృష్ణ శ్రీనివాస్, అనకాపల్లి: పంచకర్ల రమేశ్ బాబు, అరకు: సుందరపు విజయ్ కుమార్, కాకినాడ: తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, అమలాపురం: బత్తుల బలరామకృష్ణ, రాజమండ్రి: కందుల దుర్గేష్, నరసాపురం: చిల్లపల్లి శ్రీనివాస రావు, ఏలూరు: గిడ్డి సత్యనారాయణ, విజయవాడ: బొమ్మిడి నాయకర్, మచిలీపట్నం: వల్లభనేని బాలశౌరి, గుంటూరు: పిడుగు హరిప్రసాద్, నరసరావుపేట: పంతం నానాజీ, బాపట్ల: పత్సమట్ల ధర్మరాజు, ఒంగోలు: కొణతాల రామకృష్ణ, నెల్లూరు: బొలిశెట్టి శ్రీనివాస్, కడప: టి.సి.వరుణ్, రాజంపేట: కళ్యాణం శివ శ్రీనివాసరావు, కర్నూలు: చిలకం మధుసూదన్ రెడ్డి, నంద్యాల: కిలారు రోశయ్య, అనంతపురం: డా.పి.హరిప్రసాద్, హిందుపూర్: ఎస్.కె.రియాజ్, చిత్తూరు: వేగుళ్ల లీలాకృష్ణ, తిరుపతి: ఆరణి శ్రీనివాసులును నియమిస్తూ పార్టీ అధ్యక్షులు నిర్ణయం తీసుకున్నారు.

# మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని సేవలో

## మంత్రి కొల్లు రవీంద్ర



**విజయవాడ (మెట్రో న్యూస్):** మోపిదేవిలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర దర్శించుకున్నారు. శనివార ఆలయానికి వచ్చిన కొల్లు రవీంద్రకు డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆధ్వర్యంలో ఆలయ పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయ ఆవరణలోని నాగ పుట్టలో రవీంద్ర పాలు పోసి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆయన శ్రీ స్వామి వారిని దర్శించుకొనగా, ఆలయ అర్చకులు ఆయనకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొల్లు రవీంద్రను దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించి, శ్రీ స్వామి వారి చిత్రపటాన్ని ప్రసాదాలను అందించారు.దేవస్థానం బయట మంత్రి రవీంద్ర మీడియా సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు ప్రసాదాన్ని కల్తీ చేయడమే కాకుండా, ప్రజా సమస్యల గురించి మాట్లాడాల్సిన శాసనసభ, శాసనమండలిలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గందరగోళం సృష్టిస్తోందని విమర్శించారు. చేసిన తప్పులకు వైసిపి 151 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోయిందని దుయ్యబట్టారు. అయినా పశ్చాతాపం లేకుండా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరిన్ని తప్పులకు పాల్పడుతోందని, దాని పర్యవసానంగా రాబోవు ఎన్నికలలో 11 సీట్ల కంటే మరింత తక్కువకు పరిమితం అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పేదలకు వైద్యం, విద్య పట్ల కూటమి ప్రత్యేక శ్రద్ధ

- సంక్షేమం అమలులో దేశానికే ఏపీ రోల్ మోడల్

- 85 మంది లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి

- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**సంతమాగులూరు, (మెట్రో న్యూస్):** పేదలకు నాణ్యమైన వైద్యం, విద్యను అందించడంలో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకిలో మంత్రి గొట్టిపాటి శనివారం పర్యటించారు. పుట్టావారి పాలెంలోని అతిథి గృహంలో 85 మంది లబ్ధిదారులకు మంత్రి గొట్టిపాటి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను, పేదలకు కార్పొరేట్ వైద్యాన్నిఅందిస్తున్నామని తెలిపారు. అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బలహీన వర్గాల వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తుందని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. ఆస్పత్రుల ఖర్చుతో ఆర్థిక ఇబ్బందులు ఎదురు కాకూడదనే, ఆరోగ్య భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని వివరించారు. ఇటువంటి ఎన్నో కార్యక్రమాల నిర్వహణతో, పేదలకు సంక్షేమాన్ని అందించడంలో దేశానికే ఆంధ్రప్రదేశ్ రోల్ మోడల్‌గా నిలుస్తుందని ఆయన వెల్లడించారు.

ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ., స్వార్థ రాజకీయాల కోసం దేవుడిని కూడా వాడుకుంటున్న నీచ చరిత్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీది అని విమర్శించారు. చట్ట సభల్లో దేవుడి ఫోటోతో రాజకీయ నినాదాలు చేయడం దేశంలోనే ఇంత వరకు ఎక్కడా జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి విధానాలను ప్రజలు కూడా ఉపేక్షించరని ఆయన హెచ్చరించారు. మహాపచారం చేసి కూడా బుకాయించడం కేవలం వైసీపీ నేతలకు మాత్రమే చెల్లుతుందని మంత్రి గొట్టిపాటి ఎద్దేవా చేశారు. ఏదేమైనా వైఎస్సార్ కాంగ్రెస్ పాపాలను భరించడానికి ప్రజలెవరూ సిద్ధంగా లేరని మంత్రి స్పష్టం చేశారు. కార్యక్రమంలో పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

# శ్రీశైలానికి భారీగా శివరాత్రి ఆదాయం



**నంద్యాల (మెట్రో న్యూస్):**నంద్యాల జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి చెంత భక్తులు తమ భక్తిని చాటుకున్నారు. ఇటీవల అత్యంత వైభవంగా జరిగిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా స్వామి,అమ్మవార్లకు సమర్పించిన కానుకల లెక్కింపును దేవస్థానం అధికారులు పూర్తి చేశారు. గత 13 రోజులకు గాను మల్లన్నకు భారీగా ఆదాయం లభించింది. చంద్రవతి కళ్యాణ మండపంలో కట్టుదిట్టమైన భద్రత, సీసీ కెమెరాల నిఘా మధ్య జరిగిన ఈ లెక్కింపులో స్వామివారికి రూ. 5,61,81,535 ఆదాయం వచ్చినట్లు దేవస్థానం చైర్మన్ రమేష్ నాయుడు, ఈవో శ్రీనివాసరావు అధికారికంగా ప్రకటించారు. నగదుతో పాటు భక్తులు మొక్కుల రూపంలో పెద్ద ఎత్తున బంగారు, వెండి ఆభరణాలను సమర్పించారు. స్వామి అమ్మవార్లకు కానుకగా 124.5 గ్రాముల బంగారం, 5.550 కేజీల వెండి సమకూరాయి. భారతీయ కరెన్సీతో పాటు విదేశాల్లోని భక్తులు కూడా స్వామివారిపై తమ భక్తిని చాటుకున్నారు. హుండీలో 22 అమెరికా డాలర్లు , 25 ఇంగ్లాండ్ పౌండ్లు, 15 ఆస్ట్రేలియా డాలర్లు, సింగపూర్ డాలర్లు, యూరోలతో పాటు యూఏఈ దిర్హామ్స్, ఒమన్ బైసా, మలేషియా రింగిట్స్ వంటి వివిధ దేశాల కరెన్సీలు లభించాయి. ఈ లెక్కింపు ప్రక్రియలో ఆలయ అధికారులు, పర్యవేక్షకులు, శివసేవకులు పాల్గొని అత్యంత పారదర్శకంగా నిర్వహించారు. భక్తుల రద్దీకి అనుగుణంగానే ఈసారి ఆదాయం గణనీయంగా పెరిగిందని అధికారులు తెలిపారు.

# వేసవిలో భక్తులకు టీటీడీ ప్రత్యేక ఏర్పాట్లు



**తిరుమల (మెట్రో న్యూస్):** వేసవి సెలవుల్లో తిరుమలకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని టీటీడీ చర్యలు చేపట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తోంది. టీటీడీ అదనపుకార్యనిర్వహణాధికారి సీహెచ్ వెంకయ్య చౌదరి వేసవి ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. రెండు– మూడు సంవత్సరాల వేసవి డేటాను పరిగణనలోకి తీసుకుని భక్తుల సంఖ్య, వేచి ఉండే సమయం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు అన్నప్రసాదం, మంచినీటి పంపిణీ, నడక దారి భక్తులకు మార్గమధ్యలో షెడ్ల ఏర్పాటు, మాడ వీధులు తదితర ప్రాంతాల్లో కూల్ పెయింటింగ్ వేయాలని నిర్ణయించారు. అలాగే మజ్జిగ పంపిణీ పాయింట్ల సంఖ్యను పెంచి వేసవిలో భక్తుల దాహార్తిని తీర్చేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటారు. వసతి సదుపాయాలు, అన్నప్రసాదం నిర్వహణను మరింత సమర్థంగా అమలు చేయనున్నారు. నడకదారి భక్తులు, అధిక రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు చేస్తారు.

# బంగాళాఖాతాంలో అల్పపీడనం

**అమరావతి (మెట్రో న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌కు వాతావరణ శాఖ బిగ్ అలర్ట్ ఇచ్చింది. రాష్ట్రంలో ఒకవైపు వేసవి కాలం రాకముందే ఎండలు మండుతుంటే, మరోవైపు బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం అల్పపీడనంగా మారనుంది. దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం రాబోయే 48 గంటల్లో అల్పపీ డనంగా బలపడనుంది. ఇది పశ్చిమ–వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉండటంతో ఏపీలో వాతావరణం చల్లబడనుంది. తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప జిల్లాలపై దీన్ని ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు.

# డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతులకు షర్మిల హాజరు



**హైదరాబాద్ (మెట్రో న్యూస్):** ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లో నూతనంగా నియమించబడిన జిల్లా అధ్యక్షులు మరియు పట్టణ అధ్యక్షులకు వికారాబాద్ అనంతగిరి హిల్స్ వద్ద ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరంలో ఏపీసీసీ చీఫ్ షర్మిలా రెడ్డి పాల్గొన్నారు. ఏపీలోనూ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రత్యామ్నాయంగా మారిందని, ఇలాంటి సమయంలో పార్టీ బలోపేతంపై, కొత్తగా ఎన్నికైన అధ్యక్షులు అలుపెరగని కృషి చేయాలని, మహానేత వైఎస్ఆర్ ఆశయాలతో ముందుకు సాగాలని దిశా నిర్దేశం చేశారు.

# దేవుని చిత్రపటాలతో రాజకీయాలు తగవు

**విజయవాడ (మెట్రో న్యూస్):** శాసన మండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటాలను.రాజకీయ ప్లకార్డుల్లా ఉపయోగించడం, అనంతరం వాటిని నిర్లక్ష్యంగా వదిలేయడం సరికాదని, చిత్రపటాలతో రాజకీయాలు తగవని.ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ విమర్శించారు. శాసన మండలిలో వైసీపీ సభ్యులు తీరును నిరసిస్తూ శనివారం గురునానక్ కాలనీలోని ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, జనసేన నాయకులు.గాదిరెడ్డి అమ్ములు, ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు, ఏపీ బిల్డింగ్ అదర్ కనస్ట్రక్షన్ వర్కర్స్ అడ్వయిజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, రాష్ట్ర నాగవంశం సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు లతో కలిసి ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ మీడియా సమావేశం నిర్వహించారు. దేవుడి చిత్రాలను ప్లకార్డులుగా ఉపయో గించడం మాత్రమే కాకుండా, వాటిని నిర్లక్ష్యంగా విసిరే యడం హిందువుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిందని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు మాట్లాడుతూ తప్పు చేసి దొరికిపోయిన తర్వాత కూడా రాద్ధాంతం చేయడం సరికాదన్నారు. వైసీపీ నేతలు బహిరంగ క్షమాపణలు చెప్పి తమ తప్పును ఒప్పుకోవాలి" అని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిజెపి తూర్పు నియోజకవర్గ ఇన్చార్జ్ కోలపల్లి గణేష్, ఎన్టీఆర్ జిల్లా బిజెపి వైస్ ప్రెసిడెంట్ నున్న కృష్ణ, విజయవాడ కనకదుర్గ అమ్మవారి ఆలయం బోర్డ్ మెంబర్ అవ్వారు బుల్లాబ్బాయిలతో తదితరులు పాల్గొన్నారు.

# నేతన్నకు వెంకన్న దీవెన

## టీటీడీతో ఆప్కో ఒప్పందం

**అమరావతి (మెట్రో న్యూస్):**చేనేత రంగ అభివృద్ధికి, ఆప్కో బలోపేతానికి కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలిస్తున్నాయి. నేతన్నలకు 365 రోజులు ఉపాధి కల్పన లక్ష్యంగా పలు సంస్థలతో ఆప్కో ఒప్పందం చేసుకుంటోంది. దీనిలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)తోనూ ఆప్కో ఒప్పందం చేసుకుంది. కలియుగ దైవం తిరుమల తిరుపతి వెంకన్న స్వామిని దర్శించుకునే భక్తులకు వేదాశీర్వచనంలో అందజేసే కండువాలు, దుపట్టాలు, కాటన్ బ్లౌజ్‌లు టీటీడీకి సరఫరా చేయడానికి ఆప్కో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు టీటీడీ మార్కెటింగ్ శాఖ నుంచి ఆర్డర్ కాపీ ఆప్కో కు వచ్చింది. టీటీడీ నుంచి ఆప్కోకు ఇటువంటి ఆర్డర్ ఇదే మొదటిసారి కావడం విశేషం. ఈ ఆర్డర్‌తో రాష్ట్రంలో చేనేతలకు మరింత ఉపాధి లభించనుందని చేనేత సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. సీఎం చంద్రబాబునాయుడుకు, మంత్రి సవితకు, టీటీడీకి ధన్యవాదాలు తెలియజేశాయి.

# అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ కార్యక్రమం



**రేపల్లె (మెట్రో న్యూస్):** స్థానిక శ్రీ ఏ. బి. ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళా శాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. టి. సి. రవి చంద్ర కుమార్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా విద్యార్థులు మరియు అధ్యాపకులు మాతృభాష ప్రాధాన్యంపై, దైనందిన జీవితంలో మాతృభాష పాత్రపై ప్రసంగాలు చేసి, తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. మాతృభాష మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆలోచనా విధానం మరియు వ్యక్తిత్వ వికాసానికి పునాది అని ప్రసంగకర్తలు వివరించారు. ఈ సందర్భంగా తెలుగుశాఖ అధిపతి ఎమ్ భీమయ్య అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా అచ్చ తెలుగులో ఒక్క నిమిషం ప్రసంగించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ.ఏ.సీ కోఆర్డినేటర్ డా. ఎం. నరసయ్య, చరిత్ర విభాగాధిపతి డా. ఎం. దాసు, రసాయన శాస్త్ర సీనియర్ అధ్యాపకులు డా. వి. వి. రవీంద్ర, భౌతిక శాస్త్ర అధ్యాపకులు డి. సంపూర్ణరావు, ఇంగ్లీషు అధ్యాపకులు కె. బాలగురవయ్య గార్లతో పాటు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బ్లాక్‌బెర్రీస్ బెనిఫిట్స్

బ్లాక్‌బెర్రీస్ పోషకాలతో నిండిన ఆరోగ్యకరమైన పండ్లు. వీటిలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. రోజూ బ్లాక్‌బెర్రీస్ తినడం వల్ల శరీరం బ్యాక్టీరియా, వైరస్‌లు, వాపులతో పోరాడే శక్తి పెరుగుతుంది. అలాగే గుండె ఆరోగ్యం, మెదడు పనితీరు, జీర్ణక్రియ వంటి అనేక అంశాలకు ఇవి ఉపయోగపడతాయి.



మెదడు ఆరోగ్యానికి మేలు..

బ్లాక్‌బెర్రీస్‌లో ఆంథోసైనిన్‌లు అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి మెదడుకు రక్తప్రసరణను మెరుగుపరుస్తాయి. దీంతో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతుంది. వయస్సు పెరిగే కొద్దీ వచ్చే డిమెన్షియా వంటి సమస్యలను తగ్గించడంలో కూడా ఇవి సహాయపడతాయి.

గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుంది..

బ్లాక్‌బెర్రీస్‌లో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్ (ఎల్డీఎల్) తగ్గించడంలో, రక్తపోటు నియంత్రణలో సహాయపడతాయి. దీంతో గుండెజబ్బుల ప్రమాదం తగ్గుతుంది.

క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయం..

బ్లాక్‌బెర్రీస్‌లోని యాంటీఆక్సిడెంట్లు శరీరంలో ఉన్న హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ను తగ్గిస్తాయి. ఇవి క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకునే లక్షణాలు కలిగి ఉంటాయి. ముఖ్యంగా పెద్దపేగు క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడవచ్చని పరిశోధనలు సూచిస్తున్నాయి.

డయాబెటిస్ నియంత్రణ..

బ్లాక్‌బెర్రీస్‌లో ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. ఇవి ఇన్సులిన్ ప్రభావాన్ని మెరుగుపరుస్తాయి. దీంతో డయాబెటిస్ ప్రమాదం తగ్గుతుంది.

ఎముకలను బలంగా ఉంచుతుంది..

బ్లాక్‌బెర్రీస్‌లో విటమిన్ కె, విటమిన్ సి, మాంగనీస్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి ఎముకల బలాన్ని పెంచి, ఎముకలు బలహీనపడకుండా కాపాడతాయి.

జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది..

బ్లాక్‌బెర్రీస్‌లో కరిగే, కరగని ఫైబర్ రెండూ ఉంటాయి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. మలబద్ధక సమస్యను తగ్గిస్తాయి.



దంత ఆరోగ్యానికి ఉపయోగకరం..

బ్లాక్‌బెర్రీస్‌లోని పదార్థాలు నోటిలో ఉన్న హానికరమైన బ్యాక్టీరియాను తగ్గిస్తాయి. దీంతో దంతాలు, దంతమూలాలు ఆరోగ్యంగా ఉంటాయి.

బ్లాక్‌బెర్రీస్ త్వరగా చెడిపోతాయి. కాబట్టి వాటిని కడిగి బాగా ఆరబెట్టి, ఫ్రీజర్‌లో నిల్వ చేస్తే ఎక్కువ రోజులు తాజాగా ఉంటాయి. రోజూ బ్లాక్‌బెర్రీస్ తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. గుండె, మెదడు, ఎముకలు, జీర్ణక్రియ ఆరోగ్యంగా ఉండేందుకు ఇవి ఎంతో సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు.

# జన హృదయాలను గెలిచారు

**ఇటీవల జరిగిన పుర పోరులో మహిళలు సత్తా చాటారు. జన హృదయాలను గెలిచి మేయర్ పీఠం దక్కించుకున్నారు. ఆ మహిళామణులే వీరు...**

## రాజకీయాలకు ఇల్లే శిక్షణాలయం

## కూరగాయల ఉమారాణి, నిజామాబాద్ మేయర్




"మాది మధ్యతరగతి కుటుంబం. మాకు ముగ్గురు పిల్లలు. దీనితో ఇంట్లో పని ఎక్కువే ఉంటుంది. దీనికి తోడు నాకు ఒక టైలరింగ్ దుకాణం కూడా ఉంది. దాని నిర్వాహణను కూడా చూసుకుంటూ ఉండాలి. ప్రతి రోజు నా షాపుకు అనేక మంది మహిళలు వస్తూ ఉంటారు. వారితో మాట్లాడుతున్నప్పుడు నాకు అనేక విషయాలు తెలుస్తూ ఉంటాయి. చాలా మంది నాయకత్వం అంటే బయటకు ఎక్కడికో వెళ్లి పనిచేయటం అనుకుంటారు. మన ఇంటిని సక్రమంగా.. అందరూ అభివృద్ధి చెందేడట్లు నిర్వహించగలిగితే అదే నిజమైన నాయకత్వం అని నేను అనుకుంటా. రాజకీయాల్లోకి వద్దామనుకొనే మహిళలకు ఇల్లే శిక్షణాలయం.



దానిలో నెగ్గుకొస్తే చాలు. మాది ప్రేమ వివాహం. నా భర్త రమేష్ నాకు అన్ని విషయాలలోను తోడుగా ఉన్నారు. ఇక్కడ ఇంకో విషయాన్ని కూడా చెప్పాలి. నా ఉద్దేశంలో చాలా మంది మహిళలకు రాజకీయాలంటే ఒక భయం ఉంటుంది. చాలా మంది వీటిలోకి రావటానికి ఇష్టపడరు. కానీ మహిళలు ముందుకు వస్తేనే సమాజంలో మార్పు వస్తుంది. కుటుంబాన్ని సక్రమంగా నడపగలిగిన వారు సమాజాన్ని కూడా నడపగలుగుతారు. కుటుంబం, సమాజం రెండింటినీ సమన్వయం చేసే శక్తి మహిళలలోనే ఎక్కువగా ఉంటుంది. నేను మొదటి సారి ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు అనేక అనుమానాలు ఉండేవి. అయితే ఆ తర్వాతి కాలంలో అవన్నీ తొలగిపోయాయి. అయితే మనం అనుకున్నది సాధించాలంటే- సహనం, పట్టుదల అవసరం. కేవలం మహిళలు మాత్రమే కాదు. యువత కూడా రాజకీయాలలోకి రావాలి. రాజకీయాలలోకి రావాలంటే మన చుట్టూ ఉన్న సమాజం పట్ల అవగాహన ఉండాలి. చాలా మంది రాజకీయాల్లోకి రావటం అంటే పదవుల కోసమే అనుకుంటారు. కానీ ఆ పదవి పొందటానికి వెనక సేవా భావం కూడా ఉండాలి. సమాజంలోని రుగ్మతలను గమనించాలి. వాటికి చికిత్స చేయటానికి ప్రయత్నించాలి.

## మెట్రో స్పోర్ట్స్

# సౌతాఫ్రికాతో ఇండియా సూపర్ 8 మ్యాచ్

టీ20 ప్రపంచకప్ 2026లో భారత్ వరుస విజయాలతో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. లీగ్ దశలో నాలుగు విజయాలు సాధించిన టీమిండియా సూపర్-8కు చేరుకుంది. వరల్డ్ కప్ సూపర్-8లో అహ్మదాబాద్లోని నరేంద్ర మోడీ స్టేడియంలో



దక్షిణాఫ్రికాతో భారత్ తలపడనుంది. ఈ కీలక పోరుకు ముందు టీమిండియా కాంబినేషన్లో భారీ మార్పు చోటు చేసుకునే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రత్యర్థి జట్లు భారత జట్టులోని లెఫ్ట్ హ్యాండర్ బ్యాటర్లను ఆఫ్ స్పిన్నర్లతో టార్గెట్ చేస్తున్న నేపథ్యంలో కొత్త వ్యూహాలపై టీమ్ మేనేజ్మెంట్ ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఈ విషయంపై టీమిండియా అసిస్టెంట్ కోచ్ రైన్ టెన్ డస్కటే వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి.

తాజాగా రైన్ టెన్ డస్కటే మాట్లాడుతూ... భారత జట్టులో బెంచ్ లో ఉన్న ఆటగాళ్లలో మంచి ఎంపికలు ఉన్నాయి. ముఖ్యంగా సంజు శాంసన్ వంటి అనుభవజ్ఞుడైన బ్యాటర్ ఉన్నాడు. నంబర్-3 స్థానంలో ఆడిన అనుభవం సంజుకు ఉంది. స్పిన్ను సమర్థంగా ఎదుర్కొనే సామర్థం అతడికి ఉంది. ఐపీఎల్లో రాజస్థాన్ రాయల్స్ తరఫున సంజు మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ లు ఆడాడు అని చెప్పాడు. సంజు టెక్నిక్, టెంపరమెంట్ మిడిల్ ఓవర్లలో కీలక పాత్ర పోషించగలవని విశ్లేషకులు భావిస్తున్నారు. దీంతో దక్షిణాఫ్రికా లాంటి కీలక మ్యాచ్ ముందు జట్టులో అతనికి అవకాశం ఇవ్వాలనే చర్చలు జోరందుకున్నాయి.

ప్రస్తుత ప్లేయింగ్ ఎలెవెన్లో ఉన్న తిలక్ వర్మ స్థానంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పరిస్థితులు అనుకూలిస్తే.. తిలక్ స్థానంలో సంజు శాంసన్ ను తీసుకునే అవకాశం ఉందని క్రికెట్ వర్గాల్లో చర్చ సాగుతోంది. సూపర్-8 వంటి కీలక దశలో సరైన కాంబినేషన్ ఎంపిక చాలా ముఖ్యం. కాబట్టి ప్రత్యర్థి బౌలింగ్కు తగిన బ్యాటింగ్ లైనప్ను ఎంపిక చేయడంలో టీమ్ మేనేజ్ మెంట్ తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. మ్యాచ్ రోజునే అసలు ప్లానింగ్ ఏంటో తేలనుంది. సంజు గత ఇన్నింగ్స్ లో 8 బంతుల్లో 22 రన్స్ చేసిన విషయం తెలిసిందే. వరుసగా మూడు సిక్సులు, ఓ ఫోర్ బాది స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. మరోవైపు తిలక్ (స్ట్రైక్రేట్

# అభిషేక్ స్పీచ్‌కు గంభీర్ నవ్వులు

టీ -20 వరల్డ్ కప్ 2026 సూపర్ - 8 దశకు ముందు అభిషేక్ శర్మ జట్టుకు ఇచ్చిన పెప్‌టాక్ వైరల్‌గా మారింది. మూడు వరుస డక్స్ ఉన్నప్పటికీ, అతను సహచరులను ఉత్సాహపరిచాడు. గౌతమ్ గంభీర్, సూర్యకుమార్ యాదవ్ నవ్వులతో స్పందించారు.



టీమ్‌లో ఉన్న పాజిటివ్ వాతావరణం అభిమానులను ఆకట్టుకుంటోంది. సూపర్ 8 లో భాగంగా ఆదివారం దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌కు ముందు భారత జట్టు పూర్తి ఆత్మవిశ్వాసంతో ఉంది.

ఐసీసీ టీ-20 వరల్డ్ కప్ 2026లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన భారత జట్టు ప్రస్తుతం పూర్తి ఉత్సాహంతో ముందుకు సాగుతోంది. సూపర్-8 దశలో దక్షిణాఫ్రికాతో జరిగే కీలక మ్యాచ్‌కు ముందు జట్టులో పాజిటివ్ వాతావరణం స్పష్టంగా కనిపిస్తోంది.



అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ క్రికెట్ స్టేడియంలో జరిగిన తొలి ప్రాక్టీస్ సెషన్ సందర్భంగా, యువ బ్యాటర్ అభిషేక్ శర్మ జట్టుకు ప్రత్యేకంగా పెప్‌టాక్ ఇచ్చాడు. ఇప్పటివరకు టోర్నీలో మూడు వరుస డక్స్ నమోదు చేసినప్పటికీ, తన ఫామ్‌ను పక్కన పెట్టి సహచరులను ఉత్సాహపరిచేందుకు ముందుకొచ్చాడు. అభిషేక్ స్పీచ్ సమయంలో అతని ఉత్సాహం, ఎనర్జీ అందరినీ ఆకట్టుకుంది. ముఖ్యంగా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ , కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ చిరునవ్వుతో స్పందించారు. పెప్‌టాక్‌కు ముందు అభిషేక్ మాట్లాడుతూ "జట్టులో మోటివేషన్ తగ్గకుండా చూడాలనుకుంటున్నా. అందరికీ ఉత్సాహం ఇచ్చే ప్రయత్నమే ఇది. ఉపయోగపడుతుందని ఆశిస్తున్నా" అని చెప్పాడు. ఆ తర్వాత టీమ్ హడిల్‌లోకి వెళ్లిన అభిషేక్ "మన బేసిక్స్ సరిగ్గా పాటిద్దాం. ఒకరికొకరం సపోర్ట్ చేసుకుంటూ ముందుకు వెళ్దాం" అంటూ మాట్లాడాడు. చివరగా "జో బోలే సో నిహాల్.. సత్ శ్రీ అకాల్" అనే నినాదంతో తన మాటలు ముగించాడు. జట్టు అంతా కలిసి అదే నినాదం పలకడంతో డగౌట్‌లో నవ్వుల వాతావరణం కనిపించింది.

గంభీర్, సూర్యకుమార్ ఇద్దరూ నవ్వుతూ స్పందించడంతో టీమ్‌లో ఉన్న సానుకూల వాతావరణం కనిపించింది. "ఇదే ఛాంపియన్ జట్టు లక్షణం. ఒకరి ఆటను మరొకరు ఆస్వాదించడమే మన బలం" అని అభిషేక్ తన మాటల్లో పేర్కొన్నాడు. అయితే అభిషేక్‌కు వ్యక్తిగతంగా ఈ టోర్నీ ఇప్పటివరకు కలిసిరాలేదు. మూడు మ్యాచ్‌ల్లో మొత్తం ఎనిమిది బంతులే ఎదుర్కొని వరుసగా డక్స్‌తో పెవిలియన్ చేరాడు. నెదర్లాండ్స్‌పై మ్యాచ్‌లో అదృష్టం మార్చుకోవాలని మొహమ్మద్ సిరాజ్ జెర్సీ కూడా ధరించాడు. అయినా ఫలితం మారలేదు.

ఇంతకుముందు కడుపు ఇన్ఫెక్షన్ కారణంగా నమీబియాతో మ్యాచ్‌కు దూరమైన అభిషేక్, ఆస్పత్రిలో చికిత్స కూడా పొందాడు. అయినా కోలుకున్న తర్వాత మళ్లీ జట్టులో చేరి పూర్తి ఉత్సాహంతో కొనసాగుతున్నాడు. సూపర్-8 దశలో భారత్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్, జింబాబ్వే ఉన్న గ్రూప్‌లో పోటీపడుతోంది. ఆదివారం జరగనున్న మ్యాచ్‌లో సౌతాఫ్రికాతో భారత్ తలపడనుంది. ఈ మ్యాచ్‌లో గెలుపే లక్ష్యంగా జట్టు ముందుకు సాగుతోంది.

# మెట్రో ఈవినింగ్ సినిమా



## టాక్సిక్‌లో బిగ్ సర్‌ప్రైజ్..

దేశ వ్యాప్తంగా భారీ హైప్‌ని సొంతం చేసుకున్న సినిమాల్లో రాకింగ్ స్టార్ యష్ కథానాయకుడిగా నటిస్తున్న టాక్సిక్ : ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ – అప్స్ ఒకటి. మలయాళ నటి, డైరెక్టర్ గీతూ మోహన్‌దాస్ ఈ మూవీని హాలీవుడ్ యాక్షన్ సినిమాల ఏమాత్రం తీసిపోని స్థాయిలో తెరకెక్కించింది. కేజీఎఫ్ సిరీస్ సినిమాల తరువాత యష్ నుంచి వస్తున్న హై వోల్టేజ్ యాక్షన్ డ్రామా కావడం, టెక్నికల్‌గానూ హై స్టాండర్డ్స్‌లో తీసిన సినిమా కావడంతో దీని కోసం ప్రేక్షకులు, అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.కన్నీళ్లు పెట్టుకున్న వరలక్ష్మీ శరత్ కుమార్! కేవీఎన్ ప్రొడక్షన్స్ తో కలిసి హీరో యష్ ఈ మూవీని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మించాడు. ఫస్ట్ టీజర్‌తోనే దేశ వ్యాప్తంగా రచ్చకు తెరలేపారు. సెన్సార్ వర్గాలపై విమర్శలు వెల్లువెత్తడంతో ప్రధాన అధికారి టీజర్‌లకు సెన్సార్ ఉండదని, ఆ విషయంలో మమ్మల్ని నిందించొద్దని వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. రిలీజ్‌కు ముందు వివాదాలకు తెరలేపిన ఈ మూవీలో కియారా అద్వానీ కథానాయికగా నటిస్తుండగా కీలక పాత్రల్లో క్రేజీ భామలు నయనతార, , హ్యూమ ఖురేషీ, రుక్మిణీ వసంత్, తారా సుతారియా కనిపించి సర్‌ప్రైజ్ చేయనున్నారు. ఫిబ్రవరి 22 కోసం పవన్ ఫ్యాన్స్ వెయిటింగ్.. ఎందుకంటే? ఇతర కీలక పాత్రల్లో మలయాళ హీరో టొవినో థామస్, అక్షయ్ ఓబెరాయ్, డారెల్ డిసిల్వా, సుదేవ్ నాయర్, అమిత్ తివారీ నటిస్తున్నారు. మార్చి 19న ఇంగ్లీష్ వెర్షన్‌తో పాటు కన్నడ, తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలోనే ఈ మూవీ టీజర్‌ని మేకర్స్ తాజాగా రిలీజ్ చేశారు. ఈ సారి యుద్ధం వేరు..వాళ్ల కుతంత్రాలు వేరు. అందరితో విరోధం పెట్టుకుని బ్రతకలేం అంటూ యష్ చెప్పే డైలాగ్‌లు, ధురంధర్, మార్కో స్థాయి హార్డ్ కోర్ వయోలెన్స్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచేసింది. సినిమా మార్కెట్‌లో కొత్త ఆఫర్..! టీజర్ ఆద్యంతం రక్తపాతంతో సాగి అందరిని షాక్‌కు గురి చేసింది. 1970లో గోవాలో జరిగిన డ్రగ్ మాఫియా, అండర్ వరల్డ్ నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామా ఇది. అత్యంత క్రూరుడైన రాయ అనే గ్యాంగ్ స్టర్ డ్రామాగా దీన్ని తెరకెక్కించారు. గ్యాంగ్ స్టర్ రాయగా యష్ అత్యంత పవర్‌ఫుల్ క్యారెక్టర్‌లో కనిపించనున్నాడు. ఇంత వరకు బాగానే ఉంది. మేకర్స్ కూడా ఇంత వరకే ఇప్పటి వరకు రివీల్ చేస్తూ వచ్చారు. ఎక్కడా యష్ ఫేస్ కినిపించకుండా జాగ్రత్తపడినా ఐస్ తనని పట్టించాయి. పదేళ్ల క్రితం యష్ ఎలా ఉండేవాడో అదే తరహాలో ఈ రూమి క్యారెక్టర్ కనిపిస్తోంది. ఈ క్యారెక్టర్ అత్యంత దారుణంగా ఉంటుందని టీజర్ ఎండ్‌లో చూపించిన మర్డర్స్ స్పష్టం చేస్తున్నాయి. ఒక విధంగా చెప్పాలంటే యానిమల్ ఎండ్‌లో కనిపించే అజీజ్ హక్ క్యారెక్టర్‌ని పోలి ఉండటం గమనార్హం. ఈ క్యారెక్టర్‌తో యష్ తన అభిమానుల్ని షాక్‌కు గురి చేస్తూనే సర్‌ప్రైజ్ చేయబోతున్నాడని తెలుస్తోంది.

## ఓటీటీలో సందడి




ఈ వారం ఓటీటీ వేదికలు మరిన్ని ఆసక్తికర కథలతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమయ్యాయి. సందేశాత్మక విలేజ్ డ్రామా ‘శ్రీచిదంబరంగారు’ గురువారం నుంచి ఈటీవీ విన్‌లో స్ట్రీమింగ్ కానుంది. ప్రతి మనిషిలోని లోపాన్ని జయించాలనే భావాన్ని ఈ చిత్రం హృదయానికి హత్తుకునేలా చూపిస్తుంది. మరోవైపు జీవీ ప్రకాశ్ కుమార్ నటించిన కామెడీ ఎమోషనల్ డ్రామా ‘లక్కీ ది సూపర్ స్టార్’ శుక్రవారం నుంచి జియోహాట్‌స్టార్‌లో అందుబాటులోకి రానుంది. ఒక కుక్కపిల్ల చుట్టూ తిరిగే కథతో రూపొందిన ఈ సినిమా వినోదాన్ని పంచనుంది. ఇంకా ఎన్నో సినిమాలు, సిరీస్‌లు సందడి చేయనున్నాయి.

## లెస్బియన్ పాత్రలో రష్మిక.. ప్రభాస్



నేషనల్ క్రష్‌గా గుర్తింపు పొందిన రష్మిక మందానా ప్రస్తుతం వరుస విజయాలతో దూసుకుపోతోంది. టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకూ తనదైన గుర్తింపు సంపాదించుకున్న ఈ బ్యూటీ గ్లామర్‌తో పాటు నటనలోనూ మెరిట్ చూపిస్తూ స్టార్ హీరోయిన్ స్టేటస్ అనుభవిస్తోంది. ‘గీత గోవిందం’, ‘సరిలేరు నీకెవ్వరు’, ‘పుష్ప 2, యానిమల్, ఛావా, కుబేర వంటి చిత్రాలతో ఆమె భారీ క్రేజ్ సొంతం చేసుకుంది. ఇటీవలి కాలంలో కమర్షియల్ రోల్స్‌తో పాటు ప్రయోగాత్మక పాత్రల వైపు కూడా అడుగులు వేస్తూ కెరీర్‌ను విభిన్నంగా మలుచుకుంటోంది. ఇలాంటి సమయంలో ఆమె ప్రస్తుతం నటిస్తోన్న బాలీవుడ్ ప్రాజెక్ట్‌పై ఆసక్తికరమైన వార్త బయటికొచ్చింది బాలీవుడ్ ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న ‘ కాక్‌టెయిల్ 2 ’ చిత్రంలో రష్మిక కీలక పాత్రలో కనిపించనుంది. షాహిద్ కపూర్ హీరోగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో కృతి సనన్ మరో హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ మూవీకి హోమీ అదజానియా దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి అయినట్టు చిత్ర బృందం ప్రకటించడంతో విడుదలపై ఆసక్తి మరింత పెరిగింది.

అయితే ప్రస్తుతం సోషల్ మీడియాలో రష్మిక మందానా ఓ న్యూస్ చక్కర్లు కొడుతోంది. బాలీవుడ్ వర్గాల ప్రకారం ‘కాక్‌టెయిల్’ చిత్రంలో కృతి సనన్, రష్మిక స్వలింగ ప్రేమికులు(లెస్బియన్స్)గా కనిపించనున్నారనే వార్తలు వైరల్ అవుతున్నాయి. 2012లో విడుదలైన ‘కాక్‌టెయిల్’ చిత్రానికి సీక్వెల్‌గా వస్తున్న ఈ మూవీపై బాలీవుడ్‌లో మంచి అంచనాలు ఉన్నాయి. షాహిద్ కపూర్ ఇందులో ఇప్పటివరకు కనిపించని షేడ్‌లో కనిపించనున్నారని డైరెక్టర్ ఇప్పటికే హింట్ ఇచ్చారు. ఇప్పుడు రష్మిక పాత్ర గురించి వస్తోన్న వార్తలతో ఈ మూవీపై మరింత ఆసక్తి పెరిగింది. మరోవైపు రష్మిక బాలీవుడ్‌లో మరో కొత్త ప్రాజెక్ట్‌కూ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. సైన్స్ ఫిక్షన్ నేపథ్యంతో రొమాంటిక్ కామెడీ డ్రామాగా తెరకెక్కనున్న ఈ సినిమాలో రష్మిక–షాహిద్ భార్యాభర్తలుగా కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఆగస్టులో సెట్స్ మీదికి వెళ్లనున్న ఈ చిత్రానికి ‘మైదాన్’ ఫేమ్ అమిత్ శర్మ దర్శకత్వం వహించనున్నట్లు సమాచారం.

## ఏళ్ల తర్వాత టాలీవుడ్ పై కన్నేసిన కోలీవుడ్ స్టార్



ఒకప్పుడు తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకున్న తమిళ నటుడు శింబు ఇప్పుడు మళ్లీ టాలీవుడ్ వైపు అడుగులు వేయబోతున్నారనే వార్త ఇండస్ట్రీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. గతంలో ఆయన నటించిన కొన్ని సినిమాలు తెలుగులో కూడా రిలీజై మంచి రెస్పాన్స్ ను అందుకున్నాయి. అయితే కాలక్రమేణా ఆయన దృష్టి పూర్తిగా తమిళ సినిమాల వైపు మళ్లడంతో, తెలుగులో శింబు మార్కెట్ క్రమంగా తగ్గిపోయింది. ఇప్పుడు మళ్లీ బైలింగువల్ ప్రాజెక్టుతో శింబు టాలీవుడ్‌లో రీఎంట్రీ ఇవ్వడానికి రెడీ అవుతున్నట్టు తెలుస్తోంది.

## అల్లు అర్జున్ ప్రైవేట్ పార్టీలో రామ్ చరణ్–ఉపాసన

అల్లువారబ్బాయి శిరీష్ మరికొన్ని రోజుల్లో ఓ ఇంటివాడు కాబోతున్న సంగతి తెలిసిందే. ప్రేయసి నయనికతో ఏడడుగులు వేయబోతున్నాడు. ఇప్పటికే అల్లు ఫ్యామిలీలో పెళ్లి సందడి మొదలైపోయింది. ఇటీవల అల్లు సోదరులు దుబాయ్ లో గ్రాండ్ గా పార్టీ నిర్వహించారు. హైదరాబాద్ లోని అల్లు వారి నివాసంలో పసుపు దంచే కార్యక్రమంతో పెళ్లి పనులు మొదలుపెట్టారు. తమ్ముడు వివాహం సందర్భంగా అల్లు అర్జున్ తాజాగా ఓ ప్రైవేట్ పార్టీ ఏర్పాటు చేయగా.. దానికి రామ్ చరణ్ హాజరవ్వడం అందరి దృష్టిని ఆకర్షించింది.

కాబోయే వధూవరులు అల్లు శిరీష్ – నయనికలతో అల్లు అర్జున్ – స్నేహా రెడ్డి, రామ్ చరణ్ – ఉపాసన దంపతులు కలిసి ఫోటో దిగారు. ఈ పిక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో అల్లు – మెగా ఫ్యామిలీ మెంబెర్స్ బ్లాక్ డ్రెస్సుల్లో మెరిశారు. దీక్షలో ఉన్న చరణ్.. చెప్పులు లేకుండా సింపుల్ గా నిలబడి ఉన్నారు. మిగతా వారు మాత్రం మోడరన్ డ్రెస్సుల్లో కనిపిస్తున్నారు. ఈ ఫోటో నెట్టింట సందడి చేస్తోంది. చాలా కాలం తర్వాత బన్నీ – చెర్రీ ఒకే ఫ్రేమ్‌లో కనిపించడంతో అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది.

అల్లు శిరీష్ ఎంగేజ్మెంట్ కి మెగా ఫ్యామిలీ మొత్తం హాజరైంది. ఇటీవల చరణ్ – ఉపాసన దంపతులకు కవలలు పుడితే, వారికి బన్నీ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఇప్పుడు బన్నీ ఏర్పాటు చేసిన పార్టీలో చెర్రీ – ఉపాసనలు సందడి చేశారు. అల్లు అర్జున్ పార్టీలో రామ్ చరణ్ ఉపాసన దంపతులతో పాటుగా.. సుష్మిత కొణిదెల, నిహారిక కొణిదెల, వైష్ణవ్ తేజ్, సుశాంత్, రాశీ ఖన్నా, నభా నటేష్, కృతి శెట్టి, నేహా శెట్టి, సిద్ధూ జొన్నలగడ్డ, తేజ సజ్జా తదితరులు పాల్గొన్నట్లు సమాచారం. అల్లు శిరీష్ – నయనిక వివాహం మార్చి 6న వైభవంగా జరగనుంది. అల్లు ఫ్యామిలీలో చివరి వివాహం కావడంతో, చాలా గ్రాండ్ గా ఏర్పాట్లు చేస్తున్నారని తెలుస్తోంది.



## సాగర తీరాన సిమ్రాన్ చౌదరి.. నెట్టింట

తెలుగు చిత్ర పరిశ్రమలో హీరోయిన్ గా నిలదొక్కుకోడానికి కష్టపడుతున్న అందాల భామల్లో సిమ్రాన్ చౌదరి ఒకరు. హైదరాబాద్‌లో పుట్టి పెరిగిన ఈ బ్యూటీ.. 2017లో మిస్ తెలంగాణ కిరీటాన్ని కైవసం చేసుకుంది. ‘హమ్ తుమ్ చిత్రంతో ఆమె తన సినీ ప్రయాణాన్ని ప్రారంభించినప్పటికీ, ఈ నగరానికి ఏమైంది సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. బొంబాట్, పాగల్, సెహరి, అధర్వ, లవ్ మీ వంటి చిత్రాల్లో నటించింది. ఈ ఏడాది ప్రారంభంలో వనవీర చిత్రంతో అలరించిన సిమ్రాన్..తాజాగా సోషల్ మీడియాలో కొన్ని ఫోటోలు షేర్ చేసుకుంది. సముద్ర తీరాన సాగర కన్యలా మెరిసిపోతున్న ఆమె అందాలు నెటిజన్లను ఆకర్షిస్తున్నాయి.



## బాలీవుడ్ క్రేజీ డైరెక్టర్ భేటీ



బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ అలీ అబ్బాస్ జాఫర్ –టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబుల కలయిక ప్రస్తుతం సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చనీయాంశమైంది. మహేష్ బాబును అలీ అబ్బాస్ జాఫర్ ఎందుకు కలిశారు? అంటూ ఒకటే ఆరాలు మొదలయ్యాయి. ఇటీవల అలీ అబ్బాస్ జాఫర్ తన ఎక్స్ ఖాతాలో మహేష్ బాబుతో ఉన్న ఫోటోను షేర్ చేశారు. అయితే ఇది ఏదైనా సినిమా కోసం జరిగిన భేటీ అని చాలా మంది భావించినా కానీ.. ప్రాథమిక సమాచారం ప్రకారం ఇది ఒక వాణిజ్య ప్రకటన చిత్రీకరణ కోసం జరిగిన కలయిక అని తెలుస్తోంది. మహేష్ బాబు పలు కోక్ బ్రాండ్ లకు అంబాసిడర్‌గా ఉన్న సంగతి తెలిసిందే. వీటిలో మో××న్ డ్యూ యాడ్ షూటింగ్ కోసం వీరిద్దరూ కలిసినట్లు వార్తలు వస్తున్నాయి.

ప్రస్తుతం యష్ రాజ్ ఫిలిమ్స్ బ్యానర్‌లో అహాన్ పాండే– శార్వరీ వాఘ్‌లతో ఒక భారీ యాక్షన్ రొమాన్స్ చిత్రాన్ని జాఫర్ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో బాబీ డియోల్ ఒక కీలక పాత్ర (నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్ర) పోషిస్తున్నట్లు సమాచారం. దీని షూటింగ్ 2026 మొదటి త్రైమాసికంలో ప్రారంభం కానుంది. డిటెక్టివ్ షేర్దిల్ అనే చిత్రానికి జాఫర్ రచయితగా, నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

Published, Printed, Edited and Owned by **DEVARAKONDA KALIDAS** Printed at DK Publications, 2-3-691/1/A, CPL Main Road, Amberpet, Hyderabad and Published at D.No.1-9-628/4, J.P.Residency, Vidyangar, Hyderabad - 44, **Editor: D.Kalidas, RNI.NO.68319/98, Post Regd.No. HSE/953/2014-16** Phone: 99126 14007, 040-27421007